## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనలు మరియు వారి ప్రత్యేక రక్షణకై దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰهُمَّ اَيِّدْ اِمَامَنَا بِرُوْحِ الْقُدُسِ
وَبَارِكْ لَنَا فِيْ عُمُرِهٖ وَاَمْرِهٖ۔


بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ     نَحْمَدُهٗ وَنُصَلِّيْ عَلٰى رَسُوْلِهِ الْكَرِيْمِ     وَعَلٰى عَبْدِهِ الْمَسِيْحِ الْمَوْعُوْدِ

وَلَقَدْ نَصَرَكُمُ اللّٰهُ بِبَدْرٍ وَّاَنْتُمْ اَذِلَّةٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:**
సయ్యద్ రసూల్
నియాజ్
**ఉపసంపాదకులు:**
ముహమ్మద్
అక్బర్

# బదర్

తెలుగు వార పత్రిక

The Weekly
**BADAR**
Qadian
**Telugu**

సంపుటి
3
సంచిక
23
వార్షిక చందా
500/-రూ॥

www.akhbarbadrqadian.in

07 జూన్ 2018, 22 రమజాన్ 1439 హి.ఖ, 07 ఏహ్సాన్ 1397, హి.శ,


## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

شَهْرُ رَمَضَانَ الَّذِيْٓ اُنْزِلَ فِيْهِ الْقُرْاٰنُ
هُدًى لِّلنَّاسِ وَبَيِّنٰتٍ مِّنَ الْهُدٰى
وَالْفُرْقَانِ ۚ فَمَنْ شَهِدَ مِنْكُمُ الشَّهْرَ
فَلْيَصُمْهُ ط (سورۃ البقرہ:186)

" మానవులకు హితోపదేశముగా స్పష్టమైన నిరూపణలతో, సత్యాసత్యముల తారతమ్యమును వివరించు అంశాలతో ఖుర్ఆన్ రమజాన్ మాసములో అవతరించబడెను. కనుక మీలో ఎవరైన ఈ మాసమును పొందినచో ఉపవాస నియమమును పాటించవలెయును. "

**(బఖ్రహ్ :186)**

**అల్పులను, చిన్నలను కించపరచక గౌరవించుము. విద్వాంసులై అజ్ఞానులను పరిహసించక ఉపదేశించుము. ధనవంతులైనచో గర్వపడక బీదలను అనుగ్రహించుము. అన్యాయ పథమును వీడుము. ..... మీరు తొందరగా సంధి చేసుకొని తమ సోదరుల దోషములను క్షమించుము. తన సోదరునితో సంధికి రాజిపడని వాడు జిత్తులమారి. అతడు నాశనము చేయబడును. మీరు తమను పూర్తిగా విస్మరించుము. పరస్పర వ్యతిరేకతలు దూరము చేసుకొనుము. వరముల వారసులగుటకు మీరు సత్యవాదులై జీవించుము.**

**ఉపదేశము: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

సర్వాధికారము గల, సర్వము సృష్టించిన వాడొకడు గలడు. అతడే అల్లాహ్ అను నమ్మకము ఉండవలెను. అతడు శాశ్వత, అచంచల గుణములు గలవాడు. అతనేవరికి తండ్రిగాని, పుత్రుడుగాని కాడు. అతనికి మరణముగాని, బాధలు, దు:ఖములుగాని లేవు. శిలువనెక్కుటకు అతీతుడు. దూరమున్నను దగ్గరున్నవాడు. దగ్గరున్నను దూరమున్నవాడు. ఒక్కడున్నను అతడి మహిమలు అనేకములు. మానవునిలో వచ్చిన మార్పులకు అనుగుణముగా అతడొక రూపము నందు గోచరించును. ఒక నూతన మహ్యాత్యమును చూపును. తనలో వచ్చిన మార్పును బట్టి అల్లాహ్‌లో కూడ మార్పు వచ్చినదని మానవుడు భావించును. కాని అల్లాహ్ యందు మార్పు రానేరాదు. రాలేదు. మార్పు లేనివాడు సన్మార్గమవలంభించినప్పుడు అల్లాహ్ క్రొత్త రూపము నందు దర్శనమిచ్చును. మనషి ప్రగతి నొందినప్పుడు అల్లాహ్ దర్శనము కూడ ప్రగతి పంథాలో మార్గము నవలంభించినప్పుడే అల్లాహ్ తమ మహోత్యము చూపును. అల్లాహ్ మహిమలకు ఇదే పునాది. ఇతడు అల్లాహ్. అతనిని విశ్వసించి తమ సంబంధ, విరామముకంటే అతనికే ప్రాముఖ్యత నిమ్ము. ధైర్య సాహసాల నవలంభించి అతని మార్గము నందు సత్యమునే ఆచరించుము. ప్రతి విషయమందు ప్రపంచము అతనిని ప్రాధాన్యత నివ్వదు. మీరు ఆకాశమందు అతని వర్గము వారుగా పరిగణించబడుటకు అతనినే మార్గదర్శిగా చేసుకొనుము.

అనుగ్రహ సంకేతము చూపుట పూర్వము నుండే అల్లాహ్ అలవాటు. మీకు అతనికి అవినాభావ సంబంధమేర్పడి మీ అభిష్టమే అతనిదై, మీ కోరికలే అతని కోరికలై జయాపజయాలందు కూడ మీ తలలు అతని సన్నిధియందే పడినప్పుడు మీరు వాటి భాగస్తులగుదురు. మీరిట్లు చేసినచో కానరాని ఆ అల్లాహ్ మీకు దర్శనమిచ్చును. ఇట్లు చేయువాడెవడేని మీలో వున్నాడా?. అతని అభిష్టము కోరువాడు గలడా?. జయాపజయాలలో కూడ అతనినే నమ్మువాడుగలడా?. కనుక ఆపదలలోనే ముందడుగు వేయుము. అప్పుడే ప్రగతి పథమునందు కొందురు. అల్లాహ్ నామము భూమిపై వ్యాపింపజేయుటకు తమ శక్తి నంతయును ఉపయోగించి ప్రయత్నించుము. అల్లాహ్ దాసులకు నోటిమాటలతో గాని, చేతులతో గాని, మరే విధముగా గాని అన్యాయము చేయక అనుగ్రహ వైఖరి నవలంభించి వారి మేలునకై ప్రయత్నించు చుండుము. ఎవడేని దూషించిన మీరు దూషించకుము. బీద సాధుల సహాయమునకై మీరు సిద్ధముగా నుండుము. అప్పుడు మీరు స్వీకరింపబడుదురు. నాధుత్వము ప్రదర్శించు మృగములనేకములు. సాధువులుగ కనబడు సర్పాలనేకములు. కనుక ప్రత్యక్ష, పరోక్షలో తేడలేనప్పుడు మీరతనిని పొందగలరు. అల్పులను, చిన్నలను కించపరచక గౌరవించుము. విద్వాంసులై అజ్ఞానులను పరిహసించక ఉపదేశించుము. ధనవంతులైనచో గర్వపడక బీదలను అనుగ్రహించుము. అన్యాయ పథమును వీడుము. అల్లాహ్ మార్గమునే నవలంభించి అతనికే భయపడుము. మానవులను పూజించకుము. తమ ప్రభువు వైపు పూర్తిగా మరులుము. ప్రపంచమును మోహించకుము. అతని కొరకే జీవించుము. ప్రతి పాపమును, శుభ్రతను అతని కొరకే ద్వేషించుము. అల్లాహ్‌కు భయపడుచు రాత్రిని గడిపితివని ప్రతి ఉదయము, పగలంతా అల్లాహ్‌కు భయపడుచు గడిపితివని ప్రతి సాయంత్రము సాక్ష్యమిచ్చునట్లు జీవించుము. ప్రపంచ పాపవ్యసనాలకు భయపడకుము.

ప్రాపంచిక పాపకార్యములకు భయపడకుము. అవి మాయమగు పొగమాదిరివి. అవి పగలును రాత్రిగా మార్చలేవు. అల్లాహ్ శాపమునకు భయపడుము. అది పడిన వాడు నాశనమగుట తథ్యము. కపటమవలంభించి మీరు తమను తప్పించుకోలేరు. అతని దృష్టి మానవుని పాతాళము వరకు పడును. మీరు అతనిని మోసగించగలరా?. కనుక సన్మార్గామునవలంభించి పవిత్రులుగా, పరిశుద్ధులుగా సత్యవాదులుగా మారుము. మీలో ఇసుమంత కపటము మిగిలినను అది మీలో నున్న ప్రకాశమును మొత్తమును రూపుమాపును. మీరు స్వీకరింపబడరు. కొన్ని విషయములనాచరించి మా వంతు పని మేము చేసితిమని భావించి తమను మోసగించుకోకుము. మీలో సంపూర్ణ విప్లవము రావాలని అల్లాహ్ వాంచ. అతడు మీ కొక చావును కోరుచున్నాడు. తరువాత మిమ్ము జీవింపజేయును. కనుక మీరు తొందరగా సంధి చేసుకొని తమ సోదరుల దోషములను క్షమించుము. తన సోదరునితో సంధికి రాజిపడని వాడు జిత్తులమారి. అతడు నాశనము చేయబడును. మీరు తమను పూర్తిగా విస్మరించుము. పరస్పర వ్యతిరేకతలు దూరము చేసుకొనుము. వరముల వారసులగుటకు మీరు సత్యవాదులై జీవించుము. స్వార్థం పనికి రాదు.

అల్లాహ్ నోటి నుండి వెళ్ళినవి, నేను ప్రకటించు ఈ మాటలను నమ్మని వాడు ఎంతో దురదృష్టవంతుడు. నింగిపై అల్లాహ్ మీతో సంతోషపడాలని మీరు కోరినచో మీరందరు పరస్పరము ఒకే తల్లి బిడ్డలుగా మారుము. తన సోదరుని పాపములను క్షమించువాడు గొప్పవాడు. పగపట్టి క్షమించని వాడు అభాగ్యుడు. కనుక అతని భాగము నాయందు లేదు. అల్లాహ్ శాపముతో భయపడుము. దుర్మార్గుడు, గర్వితుడు, అన్యాయుడు అతన తీఇసామీప్యమును పొందలేడు. ప్రపంచమును కోరువారు గద్దలు, చీమలు, పక్షుల వలే జగత్తును దోచుకొను వారు అతని సామీప్యమును పొందలేరు. అపవిత్ర నేత్రుడు అతనికి దూరముగా నుండును. అపరిశుద్ధ హృదయము అతనినెరుగదు. అతని కొరకు అగ్నియందున్న వానికి విముక్తి కలలుగును. అతనిక కొరకు ఏడ్చువాడు నవ్వును. అతని కొరకు ప్రపంచమును వీడినవాడు కోరినది పొందును. మీరు మనస్పూర్తిగా అతని స్నేహమునకు పరుగెత్తుము. అప్పుడు అతడు మీకు మిత్రుడగును. మీరు అనుగ్రహింపబడాలనినచో తమ అధీనులను, తమ బార్య పిల్లలను తమ బీద సోదరులను దయతో చూడుము.

**(కిస్తియే నూహ్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 9-10).**


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

**సంపాదకీయం** :- (రమజాన్ మాసం)

**సహ్రీ ప్రాముఖ్యత:-**

ఉపావాసం ఉండే సంకల్పముతో ఉషోదయానికి పూర్వం తీసుకునే అన్నపానియాలనే సహ్రీ అంటారు. సహ్రీ భుజించడం సున్నత్ (సాంప్రదాయం). మహా ప్రవక్త సల్లల్లాము అలైహి వసల్లం స్వయముగా సహ్రీని భుజించేవారు. తమ అనుచరులను కూడ సహ్రీ భుజించాలని తాకీదు చేసేవారు. వారు (స) ఇలా ప్రవచించారు.

" మనం సహ్రీని భుజిస్తాం. ఇతర గ్రంథగ్రస్థులు (యూదులు, క్రైస్తవులు) సహ్రీని భుజించరు. ఇదే మనకు వారికి మధ్య ఉన్న వ్యత్యాసం."

**మరొక ఉల్లేఖనంలో ఇలా గలదు:**

"సహ్రీని భుజించండి, సహ్రీ భుజించడంలో ఎంతో శుభం గలదు." (ముస్లిం)

" రాత్రి వేళ ప్రార్థనల కోసం పగటి నిద్ర ద్వారా శక్తి పొందండి. పగటి వేళ రోజా పాటించుటకు సహ్రీని భుజించండి. "

(ఇబ్నేమాజా)

**సహ్రీ భుజించు సమయం:-**

సహ్రీ ఆలస్యముగా తినడం సున్నత్. ఇక్కడ ఆలస్యముగా అనగా ఉషోదయానికి కొన్ని నిమిషాలు ముందుగా అని అర్థం. కొందరు అర్థ రాత్రికే, మరి కొందరు ఉషోదయానికి చాలా సమయం ముందే సహ్రీ తినడం ముగిస్తారు. ఇది మంచి పద్ధతి కాదు. సహ్రీ వేళ మరి కొన్ని క్షణాలలో పూర్తి అవుతుందని భావించిన వేళ సహ్రీ తినడం పూర్తి చేయాలి. ఇలా ఆలస్యముగా భుజించడమే పుణ్యప్రదమైనది.

హజ్రత్ అనస్ (రజి) ఇలా ఉల్లేఖించిరి:- " హజ్రత్ జైద్ బిన్ సాబిత్ ఇలా తెల్పిరి. మేము దైవ ప్రవక్త సల్లల్లాము అలైహి వసల్లంతో సహ్రీ భుజించాము. ఆ తరువాత వెంటనే హుజూర్ (స) ఫజర్ నమాజ్ కోసం లేచి నిలబడిరి."

మరల హజ్రత్ అనస్ (రజి) ఇలా ఉల్లేఖించిరి:- " నేను జైద్ బిన్ సాబిత్ని ఉద్దేశించి సహ్రీకి, ఫజర్ అజాన్కు మధ్య ఎంత సమయం ఉండేది?. అని ప్రశ్నించాను. అందుకు జైద్ కేవలం ఐదు పవిత్ర ఖుర్ఆన్ సూక్తులను పఠించే సమయం ఉండి ఉంటుంది అని సమాధానం ఇచ్చిరి."

ఇక్కడ గమణించవలసిన విషయం ఏమిటనగా 5 పవిత్ర ఖుర్ఆన్ సూక్తులను పఠించుటకు అధికముగా 5 నుండి 7 నిమిషాలు పట్టవచ్చును. కావున దీనిని బట్టి మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సహ్రీని ఎంత ఆలస్యముగా భుజించేవారో తెలుస్తుంది. కావున ఫజర్ అజాన్కు 5 నుండి 10 నిమిషాల ముందు వరకు సహ్రీని భుజించ వచ్చును.

**నియ్యత్:- (సంకల్పం)**

ఉపవాసము పాటించుటకు నియ్యత్ (సంకల్పం) చేసుకోవడం కూడ తప్పనిసరి. ఉపవాస సంకల్పం రాత్రివేళ యందు లేదా సహ్రీ భుజించిన తరువాత అయినా చేసుకొచ్చును.

నియ్యత్ (సంకల్ప దుఆ) పదాలు ఈ విధముగా గలవు. **"నవ అయితు అన్ అసూము ఘదన్ లిల్లాహి తఆలా మిన్ సౌమి రమజాన్."** లేదా **" నవఅయితు బి సౌమిన్ ఘదన్ "** అని కూడ ఉచ్చరించవచ్చును.

కొన్ని సందర్భాలలో అనివార్య కారణాల వలన తెల్లవారు జామున పెందలాడ నిద్ర నుండి లేవలేకపోయినచో సహ్రీ భుజించలేదు కదా అని ఉపవాసంను మానుకోకూడదు. శక్తి ఉన్నచో నియ్యత్ను పఠించి ఆ రోజునాటి ఉపవాస దీక్షను పూర్తి చేయవచ్చును. లేదా ఆలస్యముగా తెల్లవారిన తరువాత లేచినందున ఒక గ్లాసు మంచి నీటిని లేదా పాలు త్రాగి నియ్యత్ పఠించి ఉపవాసమును పూర్తి చేయవచ్చును. అంతేగాని ఆరోజు ఉపవాసంను వదిలి వేయుడం పాపమవుతుంది.

**ఇఫ్తార్:- (ఉపవాస విరమణ)**

కొందరు ఇఫ్తార్ను చాలా ఆలస్యముగా చేస్తుంటారు. ఇది మంచి పద్ధతికాదు. నిర్ణయిత సమయంలో ఇఫ్తారు చేయడం మంచి పద్ధతి. ఇఫ్తార్ ఖర్జూర పండ్లతో చేయడం సున్నత్. ఒకవేళ ఖర్జూర పండ్లు లభించనిచో నీళ్ళతో గాని, పాలతో గాని అతి సులువుగా లభించు పదార్థముతో గాని ఇఫ్తార్ చేయవచ్చును. అంతేగాని ఇతర పదార్థాలతో ఇఫ్తారు చేసినచో భక్తి పరాయణకు అనువైనది కాదని భావించకూడదు. మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఖర్జూర పండ్లతో, మంచినీటితో ఇఫ్తార్ చేయమని తమ అనుచరులకు తాకీదు చేయడం కూడ వాస్తవమే. ఇందుకు కారణం అరబ్ దేశంలో ప్రతి ఇంటా ఖర్జూర పండ్లు సులభముగా లభించే అవకాశమున్నది. ఆపై అరబ్బులకు ఇది ఎంతో ఇష్టమైన ఆహారం.

ఇఫ్తార్ చేయించడం కూడ పుణ్యకార్యమే. ఒక్క ఖర్జూర పండుతో ఇఫ్తార్ చేయించినను అది ఎంతో పుణ్యప్రదం. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించినారు:

" ఉపవాసికి ఇఫ్తార్ చేయించడం అని లేదా ముజాహిద్కు జిహాద్ సామాగ్రినివ్వడం గాని చేసిన వ్యక్తికి ఉపాసకుడికి, ముజాహిద్కు లభించేటంత పుణ్యఫలం లభిస్తుంది. "

**ఇఫ్తార్ దుఆ:**

ఇఫ్తార్ చేసే ముందు ఈ దుఆ పఠించాలి.

**" అల్లాహుమ్మ లకసుమ్తు వ అలా రిజ్ఖిక అఫ్తర్తు."** (అబూదావూద్)

అనువాదం: ఓ అల్లాహ్! నేను నీ ప్రసన్నత కోనమే ఉపవానమును పాటించాను. నీవు అనుగ్రహించిన ఆహారంతోనే ఉపవాసం విరమిస్తున్నాను.

**ఉపవాసాన్ని భంగపర్చే విషయాలు:-**

1, అనవసరముగా నోటిలో ఉమ్మిని పోగుచేసి మింగడం.

2,వజూ సందర్భములో పుక్కిలించేటప్పుడు గాని, ముక్కులోకి నీరు ఎక్కించేటప్పుడు గాని నిర్లక్ష్యముగా వ్యవహరించటం.

3, పదే పదే ఆందోళన చెందం, కంగారు పడడం, భయపడడం.

4, పళ్ళపొడితో లేదా బొగ్గుతో పళ్ళు తోముకోవడం.

**ఉపవాసాన్ని భంగపర్చని విషయాలు:-**

1, ఉపవాస స్థితిలో మరచిపోయి ఏదైనా తినడం, త్రాగడం చేసినకూడ ఎలాంటి భంగం వాటిల్లదు.

2, పగటి పూట నిద్రించినప్పుడు స్నాము చేయవలసిన పరిస్థితి ఏర్పడడం (స్వప్న స్ఖలనం కావడం).

3, కళ్ళకు సుర్మా లేదా కాటుక పెట్టుకోవడం, తలకు నూనె రాసుకోవడం, సుగంధ పరమళాల వాసన చూడడం, శరీరాన్ని మాలిష్ చేయడం మొ॥నవి.

4, ఉమ్మినీటిని, కఫాన్ని (తెమడం) మింగడం.

5, ఈగ గాని , దోమగాని, దుమ్ము కణాలు గాని నోటిలోకి వస్తే అప్రయత్నముగా మింగి వేయడం, అలాగే చుట్టా, బీడి సిగరేట్పొగ లేదా మరేదైనా పొగ గొంతులో దిగిపోవడం.

6, చెవిలో నూనేగాని, నీరుగాని దానంతటది పోవడం.

7, అప్రయత్నంగా వాంతి కావడం.

8, పళ్ళుతోము పుల్ల వాడటం వలన.

9, తీవ్రమైన ఎండ తాకిడికి తట్టుకోలేక నోటితో పుక్కిలించడం, ముఖం కడుక్కోవడం, స్నానం చేయడం, తడి గుడ్డను కప్పుకోవడం.

10, ఎవరినైన ముద్దు పెట్టుకోవడం వలన గాని ఉపవాసానికి ఎలాంటి భంగము వాటిల్లదు.

**ఎలాంటి పరిస్థితులలో ఉపవాసాన్ని భంగం చేయవచ్చును:-**

కొన్ని సందర్భాలలో ఊహించని పరిణామాలు ఏర్పడుతుంటాయి. మానవుడు ఆరోగ్యవంతునిగానే ఉన్నాను కదా అని ఉపవాస దీక్షను ప్రారంభించడం జరుగుతుంది. కాని ఊహించని పరిణామాల వలన, వారి ఆరోగ్యరీత్య ఎదురయ్యే సమస్యల కారణముగా తప్పని పరిస్థితులలో ఉపవాసంను భంగం చేయవలసి ఉంటుంది. అందుకు సంబంధించిన కొన్ని విషయాలు మీ ముందు ప్రస్తావించడం జరుగుతుంది.

1, అకస్మాత్తుగా మూర్చవ్యాధి గాని లేదా దురదృష్టవశాత్తు ఏదేని ప్రమాదం వాటిల్లినచో ఉపవాసాన్ని భంగం చేయవచ్చును.

2, ఉపవాస దాటికి తట్టుకోలేక విపరీతంగా నీరసించిపోయినచో అన్నపానియాలు సేవించకపోతే ప్రాణమే పోతుందన్నంతగా తీవ్రమైన ఆకలి దప్పికలు ఏర్పడినప్పుడు భంగం చేయవచ్చును.

3, ఎవరికైనా పాముగాని, మరేదైనా విషపురుగు కాటు వేసినచో తక్షణమే మందువాడవలసిన పరిస్థితి ఏర్పడినచో ఉపవాసాన్ని భంగం చేయవచ్చును.

4, ఉపవాస సమయంలో నెలసరి వచ్చినప్పుడు.

తరువాత రోజులలో భంగపర్చిన ఉపవాస దినములను పూర్తిచేసి ఉపవాస వ్రతమును పూర్తి చేయాలి.

# జుమా ప్రసంగము

మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణ సమయములో అరబ్ జాతి నాగరికత, ప్రవర్తనలు, ఆధ్యాత్మికత పరిస్థితి ఎట్లుండెను. ప్రతి ఇంట్లో యుద్ధము, మద్యపానము, వ్యభిచారము, దోపిడి. ఒక విధముగా చూసినచో అన్ని రకాల పాపములు కనిపించేవి. అల్లాహ్ తఆలాతో గాని, ప్రవర్తనలతో గాని ఎవరికి ఎలాంటి సంబంధము లేకుండెను. ప్రతి ఒక్కరు ఫిర్ఔన్ వలె ప్రవర్తించేవారు. కాని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించిన తరువాత వారు ఇస్లాంలో చేరినప్పుడు వారిలో దైవ ప్రేమ, ఐక్యత స్ఫూర్తి ఎంతగా ఏర్పడినదనగా ప్రతి ఒక్కరు దైవ మార్గములో మరణించుటకు సిద్ధమైరి.

గత కొన్ని జుమా ప్రసంగాల నుండి నేను అనుచరుల సంఘటనలను ప్రస్తావించుచుంటిని. వారిలో బద్రి అనుచరులు కూడ వుండిరి. కొందరు ఇతరులు కూడ వుండిరి. బద్రి అనుచరులు ఒక ప్రత్యేక స్థాయి కలిగివున్నందున మొదట వారి ప్రస్తావన చేయాలని నేను భావించితిని. వారితో అల్లాహ్ తఆలా ఇష్టపడెను. వారు అల్లాహ్ తఆలా ఇష్టమును పొందిరి.

హజ్రత్ హంజ ముస్లిం అయిన తరువాత మక్కా ముస్లిముల విశ్వాసము దృఢమయ్యెనని కథనములలో ప్రస్తావన గలదు. అంతేగాక ఆంగ్లేయ రచయితలు కూడ హజ్రత్ హంజ మరియు హజ్రత్ ఉమర్‌లు ఇస్లాంను స్వీకరించడంతో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కార్యదీక్షతకు మరింత పటిష్టత చేకూరిందనే విషయాన్ని అంగీకరించిరి.

హజ్రత్ హంజ ఎంతటి వీరత్వము ప్రదర్శించెననగా బదర్ యుద్ధములో నిప్పుకోడి (ఓస్ట్రిచ్) రెక్కలను యుద్ధ సంకేతముగా కట్టుకొని అవిశ్వాసులలో భయభ్రాంతిని రేకెత్తించిరి. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ ఔఫ్ ఇట్లు తెలిపిరి. ఉమయ్య బిన్ ఖల్ఫ్ ఖురైషీయుల నాయకుడు మక్కాలో హజ్రత్ బిలాల్‌ను హింసించేవాడు. ఘజ్వా బదర్‌లో అన్సార్ ద్వారా హతమయ్యెను. నిప్పుకోడి రెక్కలు తమ ఛాతికి కట్టుకొన్న ఈ వ్యక్తి ఎవరని ఉమయ్య బిన్ ఖల్ఫ్ అడుగగా, వారు అబ్దుల్ ముత్తలిబ్ కుమారుడు హంజ అని నేను తెలిపితిని. ఇతడే అందరి కంటే ఎక్కువగా మాకు నష్టము కలిగించెనని ఉమయ్య ఆవేదన చెందెను.

ఉహద్ రోజున అబ్దుల్ ముత్తలిబ్ కుమారులు హంజ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందట రెండు ఖడ్గములతో యుద్ధము చేయుచుండిరి. నేను దైవ పులినని అనుచుండిరి. ఒక సారి ముందుకు వెల్లి మళ్లీ వెనక్కి వచ్చేవారు. ఇంతలోనే జారి తలకిందులుగా పడిపోయిరి. వారిని అస్వద్ అను మూర్ఖుడు హతమార్చెను. అతడు బర్ఛీతో దాడి చేసి వారిని హతమార్చెనని అబూఉసామా తెలిపిరి. వలస తరువాత 32వ నెలలో హజ్రత్ హంజ అమరులైరి. అప్పుడు వారి వయసు 59 సం॥లుండెను.

అనుచరులు ఎంత గొప్పవారనగా అల్లాహ్ తఆలా వీరితో ఇష్టపడెను, వీరు అల్లాహ్ తఆలాతో ఇష్ట పడిరి. వసతులున్నచో తమ సోదరులకు ఇచ్చేవారు. తమ గత స్థితిని గుర్తుంచుకునే వారు. అల్లాహ్ తాలా వారందరికి స్వర్గములో ప్రవేశించెదరని శుభవార్తనిచ్చెను. అల్లాహ్ తఆలా వారందరి స్థాయిని అంతస్థులను పెంచుగాక!

అల్లాహ్ తఆలా ఆ అనుచరులందరి స్థాయి అంతస్థులను పెంచుగాక! వారి త్యాగముల ఉదాహరణలను ముస్లిములు నేడు గుర్తుంచుకోవలెను. వారు తమ పుణ్యముల ఆదర్శములను స్థాపించిరి. వాటిని ఆచరించుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక!

**సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 04 మే 2018 ( 04 హిజ్రత్ 1397 హి.షు) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِينَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّينِ ۔

إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ ۔

صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّالِّينَ ۔

ఒక సందర్భమున హజ్రత్ మసీహ్ అలైహిస్సలాం ఇట్లనిరి. “ మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణ సమయములో అరబ్ జాతి నాగరికత, ప్రవర్తనలు, ఆధ్యాత్మికత పరిస్థితి ఎట్లుండెను. ప్రతి ఇంట్లో యుద్ధము, మద్యపానము, వ్యభిచారము, దోపిడి. ఒక విధముగా చూసినచో అన్ని రకాల పాపములు కనిపించేవి. అల్లాహ్ తఆలాతో గాని, ప్రవర్తనలతో గాని ఎవరికి ఎలాంటి సంబంధము లేకుండెను. ప్రతి ఒక్కరు ఫిర్ఔన్ వలె ప్రవర్తించేవారు. కాని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించిన తరువాత వారు ఇస్లాంలో చేరినప్పుడు వారిలో దైవ ప్రేమ, ఐక్యత స్ఫూర్తి ఎంతగా ఏర్పడినదనగా ప్రతి ఒక్కరు దైవ మార్గములో మరణించుటకు సిద్ధమైరి. వారు బైఅత్ వాస్తవమును వ్యక్తపరచిరి. తమ ఆచరనలతో దానికి ఉదాహరణను నిలిపిరి.”

మరల వారిట్లనిరి. “ ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరులు ఎంతటి విశ్వసనీయతతో కూడిన ఉదాహరణ చూపిరనగా దాని మాదిరి ఉదాహరణ గతములో గాని రాబోవు కాలములో గాని కనిపించదు. కాని అల్లాహ్ తఆలా తలచుకున్నచో మరల అలాగే చేయగలడు. ఈ ఉదాహరణలతో ఇతరులకు ప్రయోజనము కలుగును. ఈ జమాఅత్‌లో కూడ (వారు తమ జమాఅత్ గురించి ఇట్లనిరి.) అల్లాహ్ తఆలా ఇటువంటి ఉదాహరణలను పుట్టించవచ్చును.” మరల వారిట్లనిరి. “అల్లాహ్ తఆలా అనచరులను ఎంతో గొప్పగా ఈ విధముగా ప్రశంసించెను. **మినల్ ముమినీన రిజాలున్ సదఖూ మా ఆహదుల్లాహ అలైహి ఫమిన్‌హుమ్ మన్ ఖజా నహ్‌బహు వమిన్‌హుమ్ మన్‌యన్‌తజిర్** (అల్ అహజాబ్:24) అనగా విశ్వాసులలోని కొందరు పురుషులు అల్లాహ్ తఆలాతో చేసిన తమ వాగ్దానమును నిజము చేసి చూపినారు. కనుక వారిలోని కొందరు తమ ప్రాణములు సమర్పించిరి, మరికొందరు తమ ప్రాణములు సమర్పించుటకు నిరీక్షించుచున్నారు.” మరల ఇట్లనిరి: “ అనుచరుల ప్రశంసత గురించి పవిత్ర ఖుర్‌ఆన్‌లో గల సూక్తులను సమకూర్చడం కంటే గొప్ప ఆదర్శము మరొకటి లేదు.” (మల్ఫూజాత్ సంపుటి 7, పుట 431-433) అనగా అనుచరుల ప్రశంసతను గూరించి ఈ సూక్తిని మించిన మరొక సూక్తి లేదు. కనుక పుణ్యముల, త్యాగముల ఈ ఉదాహరణలు మనకు గొప్ప ఆదర్శములుగా నిలుచును.

గత కొన్ని జుమా ప్రసంగాల నుండి నేను అనుచరుల సంఘటనలను ప్రస్తావించుచుంటిని. వారిలో బద్రి అనుచరులు కూడ వుండిరి. కొందరు ఇతరులు కూడ వుండిరి. బద్రి అనుచరులు ఒక ప్రత్యేక స్థాయి కలిగివున్నందున మొదట వారి ప్రస్తావన చేయాలని నేను భావించితిని. వారితో అల్లాహ్ తఆలా ఇష్టపడెను. వారు అల్లాహ్ తఆలా ఇష్టమును పొందిరి.

నేడు హజ్రత్ హంజ బిన్ అబ్దుల్ ముత్తలిబ్ గురించి ప్రస్తావించెదను. వీరు ఇస్లాంను స్వీకరించిన విధానము మరియు అమరులైన విధానమును గూర్చి అహదీసులలో మరియు చరిత్రలో వివరముగా గలదు. వీరు

**అమరుల నాయకుల**ను బిరుదుతో సుప్రసిద్ధులు. ఇదే విధముగా దైవ పులి, ప్రవక్త పులి అను బిరుదుతో కూడ ఖ్యాతి గడించిరి. ఖురైషీల నాయకులైన హజ్రత్ అబ్దుల్ ముత్తలిబ్ కుమారులు హజ్రత్ హంజ. కనుక దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంనకు వీరు చిన్నాన అగుదురు. హజ్రత్ హంజ తల్లి పేరు హాల. వీరు కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు చిన్నాన కుమార్తెనే. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కంటే హజ్రత్ హంజ రెండు సంవత్సరములు పెద్ద. మరో కథనము ప్రకారము 4 సంవత్సరములు పెద్దవారు. ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు హజ్రత్ హంజ స్థన్య సోదరులు కూడ. ఎందుకనగా ఒక బానిసరాలు షుయాబ వీరిద్దరికి స్థన్యమిచ్చెను. ఆcహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దైవ ప్రవక్తగా ప్రకటించుకొన్న తరువాత 6వ సంవత్సరములో దారె అర్ఖమ్ (అర్ఖమ్ గారి గృహము) కాలములో ఇస్లాం స్వీకరించు అనుగ్రహము పొందిరి. హజ్రత్ హంజ ఇస్లాం స్వీకరించిన సంఘటనను హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) చరిత్రాత్మక సంఘటనల రూపంలో తమ ప్రత్యేక విధానములో ప్రస్తావించిరి. దాని సారాంశమును మరియు కొంత వివరణను నేను ప్రస్తావించెదను. హజ్రత్ హంజ ఏవిధముగా ఇస్లాంను స్వీకరించెను?, అందుకు ఏర్పడిన పరిణామాలు ఏమిటి?, ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గౌరవం పట్ల వారికి ఏ విధముగా అభిప్రాయము కుదిరింది?. ఏ విధముగా అబూజహల్ ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దౌర్జన్యము చేసేవాడు. వీటినన్నింటిని తలుచుకున్నచో మానవుడు చలించిపోవును. మొత్తానికి ఆ ఘటన ఈ విధముగా గలదు. ఒక రోజు ఆcహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సఫా-మర్వా అను పర్వతముల మధ్య ఒక రాయిపై కూర్చొని దైవ ఏకత్వమును ఎలా స్థాపించాలనే చింతనలో లీనమైవుండిరి. ఇంతలోనే అబూజహెల్ అక్కడికి చేరుకొని ఇలా దూషించసాగెను. ఓ ముహమ్మద్ (సల్లల్లాము అలైహి వసల్లం)! నీవు నీ అలవాటును మార్చుకోవా? అని అతి కఠినపముగా దూషించసాగెను. వారు (స) మౌనముతో అతని దూషణలను వింటూ, సంయమనం పాటించసాగిరి. ఒక్క అక్షరము కూడ ఎదురు చెప్పలేదు. దురదృష్టవంతుడైన అబూజహెల్ తన కోపమును చల్లబడునంత వరకు దూషించి, ఆ తరువాత ముందుకు వచ్చి వారిని చెంపదెబ్బ కొట్టెను. అయినను ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అతనిని ఏమియును అనలేదు. వారు కూర్చున్న చోటు మరియు అబూజహెల్ దూషించిన చోటుకు ఎదురుగానే హజ్రత్ హంజ గృహము గలదు. ఇస్లాంను స్వీకరించడానికి పూర్వం ప్రతి రోజు హజ్రత్ హంజ వీల్లు బాణము చేత పట్టుకొని ఉదయం వేటకు వెళ్లడం సాయంత్రం తిరిగి ఇంటికి రావడం, ఆ తరువాత ఖురైష్‌ల సమావేశంలో పాల్గొనడం వారి దినచర్యగా మారింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను అబూజహల్ దూషించిన రోజు మరియు దుష్టత్వముగా వ్యవహరించిన రోజు హజ్రత్ హంజ అలవాటు ప్రకారం వేటకు వెళ్ళెను. కాని అనుకోకుండా అబూజహెల్ అలా దూషిస్తున్నప్పుడు, చెంపపై కొట్టినప్పుడు హజ్రత్ హంజ కుటుం బానిసరాలు గుమ్మం వద్ద నిలబడి ఆ దృశ్యమును తిలకించెను. అబూజహెల్ పదే పదే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పైపైకి వెళ్ళుచూ దూషిస్తూ, వారిని చెంపదెబ్బ కొట్టినా కూడ వారు (స) మౌనముగా ఉంటూ వాటిని నిశబ్దముగా వినుచుండెను, సంయమనం పాటించసాగిరి.ఆ బానిసరాలు గుమ్మం వద్ద నిలబడి ఆ దృశ్యంను వీక్షించసాగెను. హజ్రత్ ముస్లెహ్ మౌవూద్ (ర) మరల వ్రాసిరి: ఆమె మహిళ కావచ్చును, అవిశ్వాసురాలే కావచ్చును, పూర్వ కాలంలో మక్కాలో బానిసల పట్ల అధికులు క్రూరముగా వ్యవహరించినను కొందరు వివేకవంతులు మాత్రం వారిని మంచిగా చూసుకునేవారు. అలా చాలా కాలం నుండి ఆ కుటుంబంలోనే ఉన్నచో చివరికి వారు ఆ కుటుంబ సభ్యులలో ఒకరిగానే భావించబడేవారు. అదే విధముగా ఆమె కూడ హజ్రత్ హంజ కుటుంబ సభ్యులకు బానిసరాలుగా వ్యవహరించ సాగింది. ఆ మహిళ స్వయముగా తన కన్నులతో ఆ దృశ్యంను చూసినప్పుడు, తన చెవులతో ఆ దూషనలను విన్నప్పుడు ఆ వాతవరణం ఆ మహిళపై చాలా ప్రవభావాన్ని చూపింది. కాని నిస్సహాయ స్థితి వలన ఏమియును అనలేక చూస్తుండిపోతూ మనసులోనే చింతించుచుండెను. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అక్కడి నుండి వెళ్లిపోగానే తిరిగి ఆ మహిళ తన పనిలో నిమగ్నమైపోయింది. సాయంత్రం హజ్రత్ హంజ వేట నుండి తిరిగి వచ్చి, తన గుర్రము నుండి క్రిందికి దిగుతూ, తన విల్లును, బాణములను చేతికి అందిస్తూ, వీరత్వంతో, పౌరుషత్వంతో ఇంట్లోకి ప్రవేశించగానే ఆ బానిసరాలు లేచి నిలబడింది. ఆమె చాలా సమయం నుండి తన కోపమును, బాధను తనలో దాచుకున్నది. ఆ ఉద్వేగంతో హజ్రత్ హంజను పెద్ద వీరునిలా తిరుగుతుంటావు నీకు సిగ్గు లేదా? అని ఆ బానిసరాలు అనగా, ఏమి జరిగినది? అని హజ్రత్ హంజ ఆశ్చర్యముతో ప్రశ్నించెను. అప్పుడు ఆ బానిసరాలు ఇట్లనెను. విషయమేమనగా మీ అన్నయ్య కుమారుడు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ఇక్కడ కూర్చొని వుండగా అబూజహెల్ వచ్చి ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దాడి చేసెను. హద్దులు దాటి దూషించెను. అనంతరం చెంపపై కొట్టెను. కాని ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎదురు చెప్పకుండా మౌనమును పాటించిరి. అయినా కూడ అబూజహెల్ దూషిస్తూనే ఉన్నాడు, దూషిస్తూనే ఉన్నాడు. చివరికి అలసిపోయి వెనుదిరిగి వెళ్లిపోయాడు. కాని ముహమ్మద్ (సల్లల్లాము అలైహి వసల్లం) వారి దూషనలకు ఎలాంటి సమాధానం కూడ ఇవ్వలేదు. నీవు పెద్ద వీరుడినని చెప్పుకుంటావు, ఎంతో గర్వముగా వేట నుండి ఇంటికి తిరిగి వస్తావు. నీవు ఉండగానే నీ అన్నకుమారితో ఈ విధముగా ప్రవర్తిస్తున్నారు అయినా కూడ నీకు సిగ్గు అనిపించడం లేదా? అని ప్రశ్నించెను. అప్పటి వరకు హజ్రత్ హంజ ఇస్లాంను స్వీకరించలేదు. అందుకు గల కారణం వారు ఖురైష్ నాయములలో గొప్పవారిగా భావించబడేవారు. పైగా అధికారము, నాయకత్వం కూడ అవరోదముగా నిలిచెను. అయినా కూడ హజ్రత్ హంజ ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సత్యవంతులని నమ్మేవారు. కాని ఆ సమయంలో హజ్రత్ హంజ తన గౌరవ మర్యాదలను , పేరు ప్రఖ్యాతలను ఇస్లాంను స్వీకరించడం కోసం త్యాగం చేయాలనుకోలేదు. కాని తన బానిసరాలితో జరిగిన వృత్తాంతం విన్న తరువాత వారి కన్నులలో రక్తము ప్రవహించెను. వారి వంశ అభిమానము ఉప్పొంగెను. విశ్రాంతి తీసుకోకుండానే కోపముతో తక్షణమే కాబా వైపు వెళ్లిరి. మొదట వారు కాబా చుట్టు ప్రదక్షిణ చేసిరి. అనంతరం అబూజహెల్ కూర్చున్న సమావేశము వైపు వెళ్లిరి. అతడక్కడ గొప్పలు చెప్పుకుంటూ ఈ సంఘటనను ఎంతో ఆనందముతో వినిపించుచుండెను. నేను ఈ రోజు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ను ఇలా దూషించినాను, ఈ రకంగా ప్రవర్తించానని గర్వములో చెప్పుచుండెను. హంజ ఆ సమావేశమునకు చేరుకోగానే తమ విల్లుతో అబూజహెల్ తలపై గట్టిగా కొట్టి, నేను ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) ను ఈ విధముగా అవమానపరిచాను అయినా కూడ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) నన్ను ఏమి అనలేదని ప్రజలకు వినిపిస్తూ నీవు నీ వీరత్వమును గురించి గొప్పగా చెప్పుకుంటున్నావా?, ఇప్పుడు నేను నిన్ను అవమాన పరుస్తాను. నీకు ధైర్యమున్నచో నా ముందు దూషించుమనెను. ఆ కాలంలో అబూజహెల్ మక్కాలో గొప్ప రాజునిగా చలామణి అయ్యేవారు. జాతికి నాయకుడిగా వ్యవహరించుచుండెను. ఫిర్అవ్‌ను వంటి దుస్థితి అతనిది. అబూజహెల్ మిత్రులు ఈ దృశ్యమును చూడగానే వారు అతి ఉద్రేకముతో లేచి, హజ్రత్ హంజపై దాడి చేయుటకు ప్రయత్నించిరి. కాని అబూజహెల్ మాత్రం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మౌనముగా తన దూషణలను భరించినందుకు, ఇప్పుడు హంజ వీరత్వము ప్రదర్శించినందుకు భయభ్రాంతుడై మధ్యలో కల్పించుకొని దాడి చేయకుండా వారిని నివారించెను. ఆపై వాస్తవానికి నేనే కొంచెం అతిగా ప్రవర్తించితిని, హంజ అంటున్నది నిజమేనని వారికి సర్దిజెప్పెను.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (రజి) తమ ప్రత్యేక పద్ధతిలో ఇట్లు వ్రాసిరి. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సఫా-మర్వా పర్వతముల నుండి తిరిగి ఇంటికి వెళ్లినప్పుడు ఎదురు జగడమాడడం నా పని కాదు, సహనముతో దూషణలను భరించవలెనని తమ మనసులో ఊహించుకొని ఉండవచ్చును. కాని అల్లాహ్ తఆలా ఆకాశమున "అ లైస అల్లాహ్ బికాఫిన్ అబ్దహు" అనుచుండెను. అనగా ఓ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నీవు జగడమాడుటకు సిద్ధముగా లేవు, కాని నీ బదులు నీ శత్రువులను

ఎదురించుటకు మేము నీకు అండగా లేమా? అల్లాహ్ తఆలా అదే రోజు అబూజహెల్‌ను ఎదురించు ఒక విశ్వసనీయున్ని వారికి ప్రసాదించెను. అబూజహెల్ తలపై బాణము కొట్టిన సమావేశములోనే హజ్రత్ హంజ తమ విశ్వాసమును ప్రకటించుచు అబూజహెల్ నుద్దేశించి ఇట్లనిరి. నేను దైవ ప్రవక్తను, దైవదూతలు నాపై అవతరిస్తారని అన్నందుకు మాత్రమే నీవు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను దూషించినావా? గట్టిగా వినండి! నేను కూడ నేటి నుండి ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ధర్మమునే ఆచరిస్తాను. ముహమ్మద్ సల్లం ప్రకటించునదే నేను కూడ ప్రకటించుచున్నాను. నీలో ధైర్యమున్నచో నన్ను ఎదురించుము. ఇలా ప్రకటించి హంజ ఇస్లాంలో చేరిరి. (రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క జీవితపు మధుర ఘట్టాలు. అన్వారుల్ ఉలూమ్, సంపుటి 19, పుట 137-139)

హజ్రత్ హంజ ముస్లిం అయిన తరువాత మక్కా ముస్లిముల విశ్వాసము దృఢమయ్యెనని కథనములలో ప్రస్తావన గలదు. అంతేగాక ఆంగ్లేయ రచయితలు కూడ హజ్రత్ హంజ మరియు హజ్రత్ ఉమర్‌లు ఇస్లాంను స్వీకరించడంతో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కార్యదీక్షతకు మరింత పటిష్టత చేకూరిందనే విషయాన్ని అంగీకరించిరి. హజ్రత్ హంజ కూడ ఇతర ముస్లిములతో పాటు మదీనా ప్రస్థానము చేసి, హజ్రత్ కుల్సూమ్ బిన్ హిదమ్ గారింట్లో బస చేసిరి. మరోక ఉల్లేఖనంలో మాత్రం వారు (రజి) సఅద్ బిన్ ఖౌస గృహములో నివాసముండిరని గలదు. మొత్తానికి మదీనా ప్రస్థానము జరిగిన పిమ్మట రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ హంజ మరియు హజ్రత్ జైద్ బిన్ హారిస్‌ల మధ్య సోదరబంధమును ఏర్పర్చెను. ఆ కారణం చేతనే హజ్రత్ హంజ ఒహద్ యుద్ధమునకు వెళ్ళుచున్నప్పుడు తన వారసునిగా హజ్రత్ జైద్‌ను ప్రకటించడం జరిగింది. (తిబ్కాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 3, పుట 6 హంజ బిన్ అబ్దుల్ ముత్తలిబ్)

మదీనా ప్రస్థానము చేసిన తరువాత ఖురైషీయుల కుట్రలు నిలిచిపోలేదు. ముసల్మానులను ఇబ్బందులకు గురి చేయు పనులనుండి వారు వైదొలగలేదు. అందుకే ముస్లిములు చాలా జాగరూకులుగా వుండవలసి వచ్చెను. అవిశ్వాసుల కదలికలపై నిఘా వుంచవలసి వచ్చేది. కథనములో ఇట్లు గలదు. ఖురైషీయుల కదలికలను ఎప్పటికప్పుడు తెలుసుకొనుటకు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు సైన్య బృందములను పంపవలసిన పరిస్థితి ఏర్పడినది. వీటిలో హజ్రత్ హంజకు అసాధారణ సేవలందించు భాగ్యము లభించింది. రబీవుల్ అవ్వల్, హిజ్రి రెండవ సంవత్సరములో హజ్రత్ హంజ నాయకత్వములో ముప్పై చురుకైన వలసదారులతో కూడిన సైనిక బృందమును ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఈస్ అను ప్రాంతము వైపు పంపిరి. హంజ తమ మిత్రులతో కలిసి వేగంగా అక్కడికి చేరుకోగా అక్కడ మక్కా యొక్క అతి పెద్ద నాయకుడు అబూజహెల్ మూడు వందల సైనికులతో ఒక సైన్యమును సిద్ధము చేసి ముస్లింల కోసం ఎదురు చూచుచుండెను. ముస్లిముల సంఖ్య కంటే వీరు పది రెట్లు ఎక్కువుండిరి. కాని ముసల్మానులు అల్లాహ్ మరియు అతని ప్రవక్త ఆదేశాలను శిరస వహించుచూ తమ గృహాల నుండి బయలుదేరినందున మృత్యువు భయం వారిలో లేకుండెను. అందుకే ఇద్దరు ఎదురెదురుగా తలపడగానే యుద్ధమునకు సిద్ధమైరి. యుద్ధము మొదలగుతుందనగా ఆ ప్రాంత నాయకుడు మజ్దీ బిన్ అమర్ అల్‌జహ్ని ఇద్దరికి సంబంధించిన వ్యక్తి అయినందున మధ్యలో వచ్చి నివారించెను. యుద్ధము తృటిలో తప్పిపోయెను.

(సేకరణ : సీరత్ ఖాతమున్నబియ్యీన్, రచయిత హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ ఎం.ఏ (రజి) పుట 329)

మరొక ఉల్లేఖనములో ఈ విధముగా గలదు. ఇస్లాం యొక్క ప్రథమ పతాకమును రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ప్రథమముగా హజ్రత్ హంజ చేతికి అప్పగించిరి. కాని మరి కొన్ని ఉల్లేఖనములలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూ ఉబైదా మరియు హజ్రత్ హంజ ఇరువురిని కలిపి ఒక యుద్ధమునకు పంపిరి. ( ఇందులో కొంత సంశయం కలదు) కాని మొత్తానికి హిజ్రి రెండవ సంవత్సరములో బనూ ఖైన్‌ఖాలో జరిగిన యుద్ధములో మాత్రం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాకమును హజ్రత్ హంజకు అప్పగించిరి.

(సీరత్ ఇబ్నే హిష్షామ్ పుట 283)

స్వాభిమానమును, ఆత్మగౌరమమును ఎల్లప్పుడు కాపాడుకుంటూ ఉండాలి అనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశములను హజ్రత్ హంజ ఎల్లప్పుడు ఆచరించేవాడు, అందుకు అనుగుణముగా నడుచుకునేవాడు. ఈ విషయమును గూర్చి కూడ కొన్ని ఉల్లేఖనములలో ఈ విధముగా గలదు. మదీనాకు వలస వచ్చిన తరువాత ఇతర ముస్లిముల వలె హజ్రత్ హంజ ఆర్థిక పరిస్థితి కూడ క్షీణించెను. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమర్ (రజి) ఇట్లు ఉల్లేఖించిరి. ఒక రోజు హజ్రత్ హంజ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి ఆదాయము పొందుటకు ఏదో ఒక సేవ నాకు అప్పగించండని అనిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఓ హంజా! తన ఆత్మ గౌరవమును నిలబెట్టుకొనుటకు ఎక్కువ ఇష్టపడతావా లేక దానిని చంపుకొనుటకు ఇష్టపడతావా? నేను దానిని నిలబెట్టుకొనుటనే ఎక్కువ ఇష్టపడతానని హజ్రత్ హంజ సమాధానమిచ్చిరి.

(మస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 2, పుట 624)

అటులైనచో దుఆలపై అధిక శ్రద్ధ చూపమని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అని, కొన్ని ప్రత్యేక దుఆలు కూడ నేర్పించిరి. ఈ దుఆను తప్పక చేయమని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అనిరి. **అల్లాహుమ్మ ఇన్నీ అస్అలుక బిఇస్మికల్ ఆజమ్ వరిజ్వానికల్ అక్బర్** (అస్సహాబ్ ఫి తమీజిస్సహాబా, సంపుటి 2, పుట 106) అనగా ఓ అల్లాహ్! నేను నీ అతి గొప్ప నామము, నీ అతి ఇష్టమును సూచించుచు యాచించుచున్నాను. వారు అనంతరం సదా దీని సత్ఫలితములు పొందిరి. అదే విధముగా హజ్రత్ హంజకు దుఆలపై ఎంతటి నమ్మకం గలదో ఆ విషయమును తెల్పునట్టి మరికొన్ని ఉల్లేఖనములు కూడ గలవు. ఆ దుఆల ఫలితముగానే నిరాశ్రయిలై వచ్చిన అనుచరులకు అల్లాహ్ తాలా కుటుంబ అవసరాలకు తగిన గృహ మరియు ఇతర సామాగ్రినంతటిని సమకూర్చినప్పుడు వారికి దుఆలపై ఎందుకు అంతగా నమ్మకం ఏర్పడదు?. కొన్ని రోజుల తరువాత హజ్రత్ హంజ బని నజ్జార్ తెగకు చెందిన ఒక అన్సారి మహిళ ఖౌలా బిన్‌త్ ఖైస్‌ను వివాహమాడిరి. నబియేకరీం వారి ఇంటికి కూడ వెళ్లివచ్చేవారు. తరువాత కాలంలో హజ్రత్ ఖౌలా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ప్రేమాభిమానాలతో కూడిన సంఘటనలను వినిపించేవారు. వారిట్లు తెల్పిరి. ఒకసారి రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం మా ఇంటికి వచ్చిరి. అప్పుడు నేను హుజూర్ (స) తో ఓ అల్లాహ్ సందేశహరుడా! అల్లాహ్ తాలా మీకు పరలోకములో స్వర్గపు కాలువను బహుకరించునని నేను విన్నాను, అది చాలా విశాలమైనదై ఉండునని స్వయముగా మీరే తెల్పినట్లుగా విన్నాను. అది నిజమేనా?. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అవును, నిజమేనని సమాధానం ఇచ్చిరి. మరల తెల్పుచూ ఇతరుల కన్న ఎక్కువగా ఆ కాలువ నుండి అన్సార్‌కు చెందిన మీ తెగ వారే ప్రయోజనం పొందాలనే కోరిక కూడ

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All
Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN®
TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

గలదని తెల్పిరి. (మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 8, పుట 822)

తమ జాతి వారు తమను వెళ్ళగొట్టడం వలన అన్సార్‌లు తమ సర్వస్వంను హుజూర్ (స) గారిపై అర్పించినందుకు అన్సారుల పట్ల హుజూర్ (స) ఎంతటి అభిమానమును వ్యక్తపర్చారో చూడండి.

బదర్ యుద్ధమును గూర్చి చరిత్రలో మరో క్రొత్త కోణపు ఉల్లేఖనము లభిస్తుంది. హి|జి రెండవ సం॥ ప్రఖ్యాత బదర్ యుద్ధము సంభవించెను. బదర్ (ఘజ్వా) యుద్ధము సమయమున అవిశ్వాసుల తరపున అస్వద్ బిన్ అబ్దుల్ అసద్ మఖ్జూమి ముందుకు వచ్చెను. ఇతడు అతి దుర్మార్గుడు, నీచుడు. ముసల్మానులు నీళ్ళకోసం వారు ఏర్పాటు చేసుకున్న నీటి తొట్టెలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నీటి తొట్టె నుండి నేను తప్పక నీరు త్రాగుతాను లేదా దానిని పనికిరాకుండా చేస్తాను లేదా దానిని నాశనం చేస్తాను లేదా దాని దగ్గర మరణింతునని కూడ అతడు ప్రమాణము చేసెను. అతడిదే ఉద్దేశముతో వచ్చెను. హ|జ్రత్ హంజ బినఖఖ్అబ్దుల్ ముత్తలిబ్ అతన్ని ఎదురించుటకు వచ్చిరి. వారిద్దరు ఎదురుపడ్డప్పుడు హ|జ్రత్ హంజ ఖడ్గముతో దాడి చేసి అతని సగం కాలును నరికి వేసిరి. అతడు నీటి తొట్టెకు దగ్గరలో పడిపోయెను. అతడు క్రింద పడిపోయినను తన ప్రమాణము పూర్తి చేయుటకు తొట్టె వైపు కదిలెను. హ|జ్రత్ హంజ అతన్ని వెంబడించి మరో దాడితో అతన్ని హతమార్చిరి. (సీరత్ ఇబ్నే హష్షామ్ పుట 298-299)

హ|జ్రత్ అలీ (రజి) ఘజ్వా బదర్ గురించి ఇట్లు తెలిపిరి. అందులో అవిశ్వాసుల సంఖ్య ముస్లిముల కంటే చాలా అధికసంఖ్యలో వుండెను. అల్లాహ్ తఆలాతో దుఃఖకర, బాధతప్త దుఆలు చేయుచు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం రాత్రంతా గడిపిరి. ఉదయం శత్రువుల సైన్యం మా సమీపంనకు చేరినది. మేము కూడ యుద్ధానికి సిద్ధముగా ఉన్నాము. అనుకోకుండా ఒక ఎర్రటి ఒంటేపై సైన్యం మధ్యలో నుండి వస్తున్న వ్యక్తిపై మా దృష్టి పడింది. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెల్పిరి. ఓ అలి! శత్రువులకు సమీపంలో ఉన్న హంజను పిలిచి ఎర్రని ఒంటేపై వస్తున్నది ఏవరో, అతడు ఏమి అంటున్నాడో అడిగి తెలుసుకొమ్మను. మరల రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి: ఒకవేళ వారికి ఏమైన మంచి చెడులు చెప్పేవారేవరైన ఉన్నచో అది కేవలం ఆ ఎర్రని ఒంటేపై ప్రయాణించు వ్యక్తియే. ఇంతలోనే హ|జ్రత్ హంజ (రజి) కూడ వచ్చిరి. అతడు ఉత్బ బిన్ రబీఅ. అతడు యుద్ధం చేయకూడదని వారిని వారిస్తున్నాడు. అందుకు అబూజహెల్ అతనిని నీవు పిరికిపందవు, నీకు యుద్ధమంటే భయం వేస్తుందా అని హేళన చేయుచున్నాడని, అందుకు ఈ రోజు పిరికి పంద ఎవరో చూద్దాం అని ఉత్బా సమాధానం ఇస్తున్నాడని సమాచారం ఇచ్చిరి. (మస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి 1, పుట 338-339) హ|జ్రత్ అలీ (రజి) ఇట్లనిరి. ఉత్బ బిన్ రబీఅ, అతని వెనుక అతని కుమారుడు, అతని సోదరుడు ముందుకు వచ్చి మమ్ములను ఎవరు ఎదురిస్తారని గట్టిగా అరిచిరి. అందుకు మేము సిద్ధముగా ఉన్నామని అన్సార్‌కు చెందిన అనేక మంది యువకులు సమాధానం ఇచ్చిరి. అందుకు ఉత్బా మీరు ఎవరని ప్రశ్నించెను. మేము అన్సార్‌లమని వీరు మరల సమాధానం ఇచ్చిరి. మరల ఉత్బా మాకు మీతో ఎలాంటి వైరమ్యంలేదు. మేము కేవలం మా చిన్నాన కుమారులతోనే యుద్ధము చేయదలచితిమని అనెను. అందుకు రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఓ హంజ!, ఓ అలీ!, ఓ ఉబైద బిన్ హారిస్! లెమ్ము, నిలబడుము, ముందుకు వెళ్ళుమని ఆదేశించిరి. ఉత్బాకు ఎదురుగా హంజ వెళ్ళగా నేను షైబా వైపు వెళ్లితిని. ఉబైద్ వలీద్‌నకు ఎదురుగా వెళ్లెనని హ|జ్రత్ అలీ తెల్పిరి. ఉబైద్, వలీద్ ఇరువురి మధ్య భయంకరమైన పోటి జరుగెను, ఇరువురు తీవ్రముగా గాయపడిరి. అప్పుడు మేము వలీద్ వైపునకు వెళ్లి అతనిని హతమార్చి యుద్ధ మైదానం నుండి ఉబైద్‌ను తీసుకొని వచ్చాము. (సునన్ అబూదావూద్, కితాబుల్ జిహాద్ హదీస్ 2665) హ|జ్రత్ అలీ, హ|జ్రత్ హంజ తమ ప్రత్యర్థులను హతమార్చిరి. రసూలేకరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఓ అలీ లెమ్ము! ఓ హంజ నిలబడుము! ఓ ఉత్బా ముందుకు వెళ్ళమని ముగ్గురిని ఆదేశించినప్పుడు వారు ముందుకు వెళ్ళుచుండగా ఉత్బా వారితో మిమ్ములను గుర్తించుటకు కొన్ని సంభాషణలు చేయమని కోరెను. ఎందుకనగా వారు కవచంను ధరించి యున్నారు. వారి ముఖములు కప్పబడి ఉన్నవి. అందుకు హ|జ్రత్ హంజ నేను హంజను, అల్లాహ్ మరియు అతని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క సిహ్నన్ని అని తెలుపెను. అందుకు చాలా మంచిది, పోటి కూడ బాగుందునని ఉత్బా సమాధానం ఇచ్చెను.

(అత్తబ్కాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ సంపుటి 2, పుట 12)

హ|జ్రత్ హంజ ఎంతటి వీరత్వము ప్రదర్శించెననగా బదర్ యుద్ధములో నిప్పుకోడి (ఓస్ట్రిచ్) రెక్కలను యుద్ధ సంకేతముగా కట్టుకొని అవిశ్వాసులలో భయభ్రాంతిని రేకెత్తించిరి. హ|జ్రత్ అబ్దుర్రహ్మాన్ ఔఫ్ ఇట్లు తెలిపిరి. ఉమయ్య బిన్ ఖల్ఫ్ ఖురైషీయుల నాయకుడు మక్కాలో హ|జ్రత్ బిలాల్‌ను హింసించేవాడు. ఘజ్వా బదర్‌లో అన్సార్ ద్వారా హతమయ్యెను. నిప్పుకోడి రెక్కలు తమ ఛాతికి కట్టుకొన్న ఈ వ్యక్తి ఎవరని ఉమయ్య బిన్ ఖల్ఫ్ అడుగగా, వారు అబ్దుల్ ముత్తలిబ్ కుమారుడు హంజ అని నేను తెలిపితిని. ఇతడే అందరి కంటే ఎక్కువగా మాకు నష్టము కలిగించెనని ఉమయ్య ఆవేదన చెందెను. (సీరత్ ఇబ్నే హష్షామ్ పుట 302)

ఘజ్వా బదర్‌లో హ|జ్రత్ హంజ పాల్గొనటాన్ని ఆంగ్ల చరిత్రకారుడు సర్ విలియమ్ మియూర్ ఇట్లు వ్రాసెను. నిప్పుకోడి రెక్కలు కట్టుకున్న హ|జ్రత్ హంజ ప్రతి చోట ప్రత్యేకంగా కనిపించే వారు. అనేక మంది నాయకులను వారు యుద్ధములో హతమార్చిరి. ఘజ్వా ఉహద్‌లో హ|జ్రత్ హంజ వీరోచితంగా పోరాడిరి. వారి ఈ ధైర్యము అవిశ్వాసులకు చాలా కోపము తెప్పించెను. బుఖారి (హదీసు గ్రంధము)లో దీని వివరాలిట్లు గలవు.

హ|జ్రత్ జాఫర్ బినఖ్ ఉమ్రూ బిన్ ఉమయ్య జమ్రి ఇలా తెల్పిరి: మేము ఉబేదుల్లాహ్ బిన్ అద్ది బిన్ ఖయార్ తో ఒక ప్రయాణం చేశాము. సిరియాలోని ప్రముఖ నగరమైన హంస్‌కు చేరుకోగానే ఉబేదుల్లాహ్ బిన్ అద్ది గారు నాతో మీరు హబ్షికి చెందిన వహ్షి బిన్ హర్బ్‌ను కలుసుకోవాలను కుంటున్నారా? అని ప్రశ్నించెను. హ|జ్రత్ హంజయొక్క మరణం గూర్చి వారిని అడిగి తెలుసుకోవచ్చును. అందుకు నేను మంచిది , వెళ్ళేదమని సమాధానం ఇచ్చాను. వహ్షి హంస్‌లో ఉండేవాడు. ఈ క్రమములోనే మేము వారి నివాస స్థలమును గూర్చి తెలుసుకోవడం ప్రారంభించగా, వారు తమ భవనం ముందు గల నీడలో కూర్చున్నారని మాకు సమాధానం ఇచ్చిరి. మరల జాఫర్ ఇట్లు తెలిపెను. మేము వారి వద్దకు చేరుకొని కొంత సమయం నిలబడే ఉన్నాము. మేము అస్సలాము


## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**"అల్లాహ్ ప్రమాణము"**


పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

అలైకుం తెలుపగా వారు అందుకు సమాధానం ఇచ్చిరి. ఉబేదుల్లాహ్ ఆ సమయంలో తలపాగతో తల మరియు ముఖమును కప్పుకొని ఉండిరి. వహ్షి కేవలం వారి కన్నులను, కాళ్ళను మాత్రమే చూడగలరు. అప్పుడు ఉబేదుల్లాహ్ వహ్షి నన్ను గుర్తుపట్టితివా? అని ప్రశ్నించెను. అప్పుడు వారు అతనిని శ్రద్ధతో చూసి అల్లాహ్ సాక్షిగా తెల్పుచున్నాను నేను గుర్తుపట్టలేదు. కాని నాకు గుర్తున్నంత వరకు అద్ది బిన్ ఖయార్ ఒక మహిళను వివాహమాడెను. ఆ మహిళను ఉమ్మే కతాల్ బిన్త్ అబి లైస్ అని పిలుచుకుంటారు. ఆ మహిళ ద్వారా మక్కాలో అద్దికి ఒక కుమారుడు జన్మించెను. నేనే అతనికి పాలు త్రాగుపించే వాడిని. ఆ బాలుడిని ఎత్తుకొని అతని తల్లితో వెళ్ళేవాడిని. ఆ పిల్లవాడిని అతని తల్లికి ఇచ్చేవాడిని. నేను నీకాళ్లను చూసాను. కావున ఆ బాలుడివి నీవే అని గుర్తుపట్టానని సమాధానం ఇచ్చెను. అనగా అతడు కాళ్ళను చూసి గుర్తుపట్టెను. ఇది విన్న తరువాత ఉబేదుల్లాహ్ తన ముఖంపై గల ముసుగును తొలగించి, హ్రజత్ హంజ అమరులైన సన్నివేశమును వినిపించుమని అడిగిరి. వారిట్లు తెల్పిరి: హ్రజత్ హంజ తయీమా బిన్ అద్దిబిన్ ఖయార్‌ను బదర్ యుద్దంలో హతమార్చేను. ఒకవేళ నీవు మా పిన్నానకు బదులు హంజను హతమార్చినచో నీకు స్వతంత్రము లభించునని నా యజమాని జుబైర్ బిన్ మఅతమ్ నాతో అనెను. ప్రజలు ఒహద్ యుద్దానికి సిద్దమవుచుండిరి. ఉనైన్ అనే పర్వతము ఒహద్ పర్వత శ్రేణులలో ఒకటి. ఒహద్ మరియు ఉనైన్ పర్వతాల మధ్య ఒక లోయ గలదు. నేను కూడ యుద్ధం చేయుటకు ప్రజలతో కలిసి బయలు దేరాను. ప్రజలు యుద్ధం చేయుటకు వరసలు చక్కదిద్దుకొనుచున్న సమయంలో సిబహ్ మైదానంలోకి వచ్చి నాతో తలపడుటకు ఎవరైనా ఉన్నారా? అని సవాలు విసర సాగెను. ఆ సవాలు విని హ్రజత్ హంజ పోరాడుటకు మైదానంలోకి వచ్చెను. ఆ తరువాత ఓ సిబహ్! నీవు అల్లాహ్ మరియు అతని ప్రవక్తతో పోరాటం చేయుదువా? అని ఒక్కసారిగా మెరుపుదాడి చేయగా క్షణాల్లో కథ ముగిసింది. అనగా అతనిని వెంటనే తమ ఆధినములోకి తెచ్చుకొని హతమార్చేను. ఆ వహషి మరల ఇట్లు తెలిపెను. నేను హ్రజత్ హంజ కొరకు ఒక బండరాయి వెనుక దాగి ఉన్నాను. ఇంతలోనే వారు నా సమీపంనకు చేరగానే నేను ఆ ఈటతో వారి బొడ్డు కింది భాగంలో దాడి చేసి బలవంతముగా నొక్కగా అది రెండవవైపునకు వచ్చింది. అవే వారి చివరి క్షణాలు. ప్రజలు యుద్ధం తరువాత తిరిగి వెళ్ళుచుండగా నేను కూడ వారితో కలసి వెళ్లాను, అలా మక్కాలోనే నివాసం ఉన్నాను. కాని ఎప్పుడైతే మక్కాలో ఇస్లాం వ్యాపించిందో అప్పుడు నేను మక్కాను వీడి తాయిఫ్‌కు వెళ్ళాను. ప్రజలు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం వైపు రాయబారులను పంపిరి. రాయబారులను ఏమి అనకూడదని నాకు నచ్చజెప్పుచుండిరి. అలా నన్ను వారితో మక్కా పంపిరి. ఆ తరువాత నన్ను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందు నిలబెట్టిరి. వారు (స) నన్ను చూసి వహ్షివి నీవేనా? అని ప్రశ్నించిరి. అందుకు అవును అని సమాధానం ఇచ్చాను. హంజను నీవే హతమార్చితివా? అని మరల హుజూర్ (స) ప్రశ్నించిరి. అందుకు మీరు చెప్పునది నిజమేనని సమాధానం ఇచ్చాను.అందుకు హుజూర్ (స) ఇకపై ఎన్నడు నీవు నీ ముందు కనిపించకూడదని సూచించిరి. ఆ ఆదేశం తరువాత నేను అక్కడి నుండి బయలుదేరాను. తరువాత కాలంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించిరి. ఇంతలోనే ముసైల్మ కజ్జాబ్ ద్రోహం చేయగా, నేను ముసైల్మ వైపు వెళ్లాను. బహుశా అతనిని హతమార్చి ఇస్లాంకు ప్రయోజనం చేకూర్చినచో హ్రజత్ హంజను హతమార్చిన పాపంనకు పరిహారం చెల్లించినట్లు అవుతుందని భావించాను. నేను కూడ ప్రజలతో కలసి యుద్ధం చేయుటకు వెళ్ళాను. ఆ తరువాత పరిస్థితి అందరికి తెలిసినదే. ఒక వ్యక్తి ఒక గోడకు నక్కి ఉండడంను నేను చూసాను. చూడడానికి గోదుమరంగు గల ఒంటెలా కనిపించుచుండెను. తల వెంట్రుకలు చాలా మాసిపోయి ఉండెను. నేను వెంటనే అతనిపైకి నా ఈటను విసిరాను. అది అతని చాతిలో దిగెను. నేను బలవంతముగా దించగా అది రెండు బుజాల మధ్యలో నుండి బయటకు వెళ్ళెను. అంతలోనే ఒక అన్సార్ వ్యక్తి వచ్చి అతని తలను నరికివేసెను. అలా అతడు తుది శ్వాస విడిచెను. (సహి బుఖారి, కితాబుల్ ముఘాజి, బాబ్ ఖతల్ హంజతు బిన్ అబ్దుల్ ముత్తలిబ్, హదీస్ 4072)

ఉమైర్ బిన్ ఇస్‌హాఖ్ ఇట్లు తెలిపెను. ఉహద్ రోజున అబ్దుల్ ముత్తలిబ్ కుమారులు హంజ ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ముందట రెండు ఖడ్గములతో యుద్ధము చేయుచుండిరి. నేను దైవ పులినని అనుచుండిరి. ఒక సారి ముందుకు వెల్లి మల్లీ వెనక్కి వచ్చేవారు. ఇంతలోనే జారి తలకిందులుగా పడిపోయిరి. వారిని అస్వద్ అను మూర్ఖుడు హతమార్చెను. అతడు బర్చీతో దాడి చేసి వారిని హతమార్చెనని అబూఉసామా తెలిపిరి. వలస తరువాత 32వ నెలలో హ్రజత్ హంజ అమరులైరి. అప్పుడు వారి వయసు 59 సం॥లుండెను. మరో ఉల్లేఖనంలో ఈ విధముగా గలదు. అబుసుఫ్యాన్ భార్య హిందా సైన్యంతోటి ఒహద్ యుద్దమునకు వచ్చినది. ఆమే తన తండ్రిని హతమార్చినందుకు హంజతో ప్రతికారం తీర్చుకొనుటకు వచ్చినది. బదర్ యుద్దంలో ఆమే తండ్రి హ్రజత్ హంజ చేతిలో పోరాడుతూ మరణించెను. అందుకే హ్రజత్ హంజ కాలేయమును, గుండెను నాలుకతో చప్పరించెదనని ప్రతిజ్ఞ పూనింది. ఆ పరిస్థితి ఎదురైనప్పుడు, హ్రజత్ హంజ మృతి చెందినప్పుడు అన్యారాధులు వారి శరీరంను అవమానపరిచిరి. వారి ఆకృతిని మార్చివేసిరి. ముక్కు చెవులు మొ॥ బాగాలను కోసివేసిరి. హ్రజత్ హంజ గుండెను తీసి ఇవ్వగా హిందా దానిని చప్పరించడం ప్రారంభించింది. దానిని మింగలేక పోయేసరికి విసిరి పారేసింది. ఈ విషయం ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు తెలియగానే హ్రజత్ హంజ మాంసంను చప్పరించిన వారికి నరకమే శరణమవుతుందని తెల్పిరి. అంతేగాకా సీరత్ ఇబ్నె హిశ్శామ్ (చరిత్ర పుస్తకము)లో ఇట్లు గలదు. హ్రజత్ హంజ మృతదేహం వద్ద ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిలిచి ఇట్లనిరి. ఓ హంజ! నీ ఈ ఆపద కంటే ఎక్కువ ఆపద నాకెన్నడు అందదు. నేను ఇంతకంటే బాధాకరమైన దృశ్యమును ఎన్నడు చూడలేదు. ఏడు ఆకాశములలో అబ్దుల్ ముత్తలిబ్ కుమారుడు అల్లాహ్, అతని ప్రవక్త పులి అని వ్రాయబడినట్లు జిబ్రాయీల్ వచ్చి నాకు తెలిపెను. (సిరత్ ఇబ్నే హిష్షామ్, పుట 395)

హ్రజత్ జుబైర్ (రజి) ఇట్లు తెలిపిరి. ఘజ్వా ఉహద్ రోజున చివరలో నా తల్లి హ్రజత్ సఫియ్య చాలా వేగంగా వచ్చుచు కనిపించిరి. అమరుల మృతదేహాలను ఒక మహిళ వచ్చి చూడడాన్ని నబీ కరీం సల్లల్లాహుఅలైహి వసల్లం మంచిది కాదని భావించి, ఆమెను నిలువరించండని అనిరి. హ్రజత్ జుబైర్ (రజి) ఇలా తెల్పిరి నేను శ్రద్ధగా చూడగా వారు నా తల్లి హ్రజత్ సఫియా అని గ్రహించాను. కావున నేను పరుగెత్తుకుంటూ వెళ్లి వారు అమరుల మృతదేహాల వద్దకు చేరకముందే నేను వారి వద్దకు చేరి వారికి అడ్డు చెప్పితిని. ఆమె నా యదపై కొట్టి నన్ను వెనక్కి నెట్టి వేసి ఇట్లనిరి. ప్రక్కకు తప్పుకో! నేను మీ రెవరి మాట వినను. మీరు ఆ మృతదేహాలను చూడకూడదని నబీ కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించిరని నేను





వారికి తెలిపితిని. ఇది వినగానే వారు ఆగిపోయిరి. తమ వద్ద నున్న రెండు వస్త్రములిచ్చి నేను హంజ కొరకు తీసుకొచ్చితినని అనిరి. ఎందుకనగా వారు అమరులైనట్లు నాకు తెలిసిపోయెను.

ఆ కాలపు విధేయత ఇట్లు వుండెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పినారని వినగానే బాధలో వున్నను ఉద్రేకములో వున్నను వెంటనే తమ మనోభావాలను అదుపు చేసుకొని, ఆగి పోయిరి. ఇది సంపూర్ణ విధేయత. నీ సోదరుని కొరకు వస్త్రము తీసుకవచ్చానని తెల్పిరి. అమరుడైనాడని నాకు తెలిసింది. నీవు వారిని ఈ వస్త్రములోనే వారిని సమాధి చేయమనెను. హజ్రత్ హంజను రెండు వస్త్రాలతో సమాధి చేయుచుండగా వారి ప్రక్కనే మరొక అన్సార్ అమరుడు కనిపించెను. అతని మృతదేహంను కూడ హజ్రత్ హంజ మృతదేహంను చేసినట్లే చేసిరి. హజ్రత్ హంజను సమాధి చేయుటకు రెండు వస్త్రాలను ఉపయోగించుటకు, వారి ప్రక్కనే ఉన్న అన్సార్ అమరునికి ఏ లాంటి వస్త్రము లేకుండా సమాధి చేయుటకు మాకు సిగ్గుగా అనిపించెను. అందుకే ఇక వస్త్రములో హజ్రత్ హంజను మరో వస్త్రములో ఆ అన్సార్ అమరుడిని సమాధి చేయాలని నిర్ణయించబడెను. పరిక్షించి చూడగా వారిలో ఒకరు పొడువుగా ఉండిరి. అందుకే మేము ఏ వస్త్రమును ఎవరికి కేటాయించాలో అర్థం కాకపోగా చివరికి చిట్టివేసి అందులో వచ్చిన విధముగా వారికి ఆయా వస్త్రములను కేటాయించితిమి. చివరికి అలా ఒకే వస్త్రములో హజ్రత్ హంజను సమాధి చేసిరి. వారి తలపై కప్పినచో రెండు కాళ్లు బయటికి వచ్చేవి. కాళ్లపై కప్పినచో తల బయటికి వచ్చేది. ఈ విషయంను తెలుసుకున్న రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తల భాగంను వస్త్రముతో కప్పి అర్ఖుఖర్ గడ్డి వేసి కాళ్లు కప్పాలని సూచించిరి. హజ్రత్ హంజ మరియు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ హజఫ్ను ఒకే సమాధిలో సమాధి చేసిరి. నబియే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అందరి కన్న ముందు హజ్రత్ హంజ జనాజ నమాజ్ చదువించిరి.

(అత్తబ్కాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్, సంపుటి 3, పుట 6-7)

అబ్దుల్లాహ్ బిన్ మసూవూద్ (రజి) ఇలా ఉల్లేఖించిరి. రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఆ రోజు హజ్రత్ హంజ మృతదేహమును తన ముందు పెట్టుకొని జనాజ ప్రార్థన చదువించిరి. ఆ తరువాత వారి ప్రక్కన మరొక అన్సార్ అనుచరుని మృతదేహమును పెట్టి జనాజ నమాజ్ సల్పిరి. ఆ తరువాత ఆ అన్సార్ అనుచరుని మృతదేహమును తీసి ఇతర అనుచరుల మృతదేహమును పెట్టి జనాజ నమాజ్ సల్పిరి. ఆ తరువాత ఆ అనుచరుని మృతదేహంను తీసి వారి స్థానంలో ఇతర అమరుల మృతదేహాలను పెట్టసాగిరి. కాని చివరి వరకు హజ్రత్ హంజ మృతదేహంను అక్కడి నుండి కదిలించకుండిరి. అలా ఆ రోజు ఇతర అమరులతో పాటు హజ్రత్ హంజ మృతిదేహనికి 70 సార్లు అంత్యక్రియ ప్రార్థన చదివించిరి. ఎందుకనగా ప్రతి సారి హజ్రత్ హంజ మృతదేహము అక్కడే వుండేది. (అత్తబ్కాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 11)

హజ్రత్ అబూహురైర (రజి) ఇలా ఉల్లేఖించిరి. హజ్రత్ హంజ బంధువులతో సత్ప్రవర్తనతో వ్యవహరించడమే గాకుండా వారికై అన్ని రకాల పుణ్యకార్యములు చేయుటకు ఎల్లప్పుడు సిద్ధముగా ఉండేవారు. అందుకే అమరత్వం పొందిన తరువాత ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ హంజ మృతదేహంను ఉద్దేశించి ఇలా సంబోధించిరి. అల్లాహ్ కరుణమీపై ఉండుగాకా!మీరు ఎలాంటి వారనగా, మీలా బంధువుమిత్రులతో సత్ప్రవర్తనతో వ్యవహరించువారు,సత్కార్యములు చేయువారు మరెవరు లేరు. ఈ రోజు తరువాత మీకు ఎలాంటి బాధ లేదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంగారి పిన్నాన మరియు ముసల్మానుల వీరోచితముగా పోరాదు నాయకుడు హజ్రత్ హంజను ఎంతో దీనస్థితిలో, సాధారణముగా సమాధి చేసిన విషయమును అనుచరులు తరువాత కాలంలో ఎంతో బాధతో దు:ఖముతో వినిపించేవారు. తరువాత కాలంలో ఏర్పడిన విలాసవంతమును చూసి హజ్రత్ హంజను సమాధి చేయునట్టి సమయంలో ఒక దుప్పటి కూడ సరిగా లభించలేదు, తల కప్పినచో, కాళ్ళు కనిపించేవి, కాళ్ళను కప్పినచో తల కనిపించేదని చివరికి వారి కాళ్ళను గడ్డి కప్పివేసి సమాధి చేసిన విషయమును గుర్తు చేసుకొని హజ్రత్ ఖబాబ్ (రజి) రోధించేవారు.

(మస్నద్ అహ్మద్ బిన్ హంబల్ సంపుటి7, పుట 71-72)

హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ పరిస్థితి కూడ ఈ విధముగానే ఉండేది. ఒకసారి వారు ఇఫ్తార్ చేయుచున్న సమయంలో ఎంతో అమోఘమైన, రుచికరమైన భోజనంను వారికి అందించగా వారు ఆ భోజనమును చూసి గతంలో అనుభవించిన పేదరికాన్ని గుర్తుచేసుకొని రోధించేవారు. మరల ఇట్లనేవారు. హజ్రత్ హంజ అమరత్వంను పొందెను. నాకన్న గొప్పవారు. వారిని సమాధి చేయుటకు ఒక్క దుప్పటి కూడ ఖరీదు చేసే పరిస్థితి మాకు లేకుండెను. ఆ తరువాత మాపై ప్రపంచపు విలాసాలు తెరుచుకోబడినవి. ప్రపంచములో మాకు అన్నియు లభించినవి. మేము చేసిన సత్కార్యములకు ఈ ప్రపంచములోనే ప్రతిఫలం లభించినచో ఎలా అని మేము భయభ్రాంతులకు గురి అయ్యేవారయు. ఆ తరువాత వారు ఎంతగా రోధించిరనగా ఆ భోజనమును కూడ ఆరగించుటకు సిద్ధముగా లేకుండిరి.

(సహి బుఖారి, సితాబుల్ మఘాజి, బాబ్ ఘజ్వయే ఒహద్. హదీస్ 4045)

వీరు ఎలాంటి వారనగా అల్లాహ్ తఆలా వీరితో ఇష్టపడెను, వీరు అల్లాహ్ తఆలాతో ఇష్ట పడిరి. వసతులున్నచో తమ సోదరులకు ఇచ్చేవారు. తమ గత స్థితిని గుర్తుంచుకునే వారు. అల్లాహ్ తాలా వారందరికి స్వర్గములో ప్రవేశించెదరని శుభవార్తనిచ్చెను. అల్లాహ్ తఆలా వారందరి స్థాయిని అంతస్థులను పెంచుగాక!

మరొక ఉల్లేఖనంలో ఈ విధముగా గలదు: హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ ఇలా ఉల్లేఖించిరి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒహద్ యుద్ధం నుండి తిరిగి వచ్చాక అన్సార్ మహిళలు తమ భర్తల మృతిపై రోధించేవారని, తమ గుండెలను బాధుకునేవారని తెలిసినది. హంజ కోసం రోదించేవారే లేరా? అని ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రశ్నించగా అన్సార్కు చెందిన కొందరు మహిళలు హంజ కోసం రోధించుటకు ఏకమైరి. ఆ తరువాత నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం నిద్రకు ఉపక్రమించిరి. వారు నిద్ర నుండి మేల్కొను నంత వరకు ఆ మహిళలు రోధిస్తూనే ఉండిరి. అందుకు నబీయే కరీం సల్లల్లాహు అలైహి వసల్లం వీరు ఈ రోజంతయు హంజనే తలచుకుంటూ రోధించునట్లు ఉన్నారు కావున వారిని పంపించమని సూచించిరి. ఆ తరువాత నబీకరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చిరి. ఈ రోజు తరువాత ఎవరు కూడ ఏ మృతిని కోసం రోధించకూడదు. మీరందరు మీ గృహాలకు వెళ్ళిపొమ్ము. (మస్నద్ అహ్మద్ బిన్ హంబల్, సంపుటి 2, పుట 418-419 హదీస్ సంఖ్య 5563)

ఈ విధముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతులను గూర్చి రోధించడంను అరికట్టిరి. అన్నిరకాల దురాచారాలను వారు (స) నివారించిరి. అన్సార్ మహిళల మనోభావాలను ఎంతో వివేకవంతముతో చల్లార్చిరి. వారిని తమ భర్తలు, సోదరులకు, కుమారుల మృతిపై రోధించకుండా ఒక్కసారిగా అడ్డుకోకుండా ముందుగా వారిని హజ్రత్ హంజ కోసం, మరియు జాతికి జరిగిన అతి పెద్ద అన్యాయం కోసం రోధించమని సూచించిరి. ఆ తరువాత హజ్రత్ హంజ కోసం రోధించకూడదని నిలువరించిరి. సహనంను, ఓర్పును పాటించాలని ఆదేశించిరి. ఆ తరువాత ఎవరి కోసం రోధించకూడదని హెచ్చరించిరి. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను కు వారి చివరి క్షణాల వరకు హజ్రత్ హంజ (రజి) మృతి పట్ల చాలా బాధ ఉండెను.

హజ్రత్ హంజ అమరులైనప్పుడు కాబ్ బిన్ మాలిక్ ఒక శోక పద్యము ఇట్లు వ్రాసిరి. నా కనులు కన్నీరు కార్చుచున్నవి. హంజ మృతిపై రోధించుటకు వాటికి పూర్తి హక్కు గలదు. కాని దేవుని పులి మరణించినందున ఏడ్చి, రోధించడంతో ఏమి సాధించవచ్చును. దేవుని పులి ఏ ఉదయం అమరులైనారో నేడు ఒక వీరుడు అమరుడైనాడని ప్రపంచము పలికెను. (అసదుల్ ఘాబా సంపుటి 2, పుట 63, హంజ బిన్ అబ్దుల్ ముత్తలిబ్)

అల్లాహ్ తఆలా ఆ అనుచరులందరి స్థాయి అంతస్థులను పెంచుగాక! వారి త్యాగముల ఉదాహరణలను ముస్లిములు నేడు గుర్తుంచుకోవలెను. వారు తమ పుణ్యముల ఆదర్శములను స్థాపించిరి. వాటిని ఆచరించుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక!

## కెనడాలో నిర్వహించిన శాంతి సదస్సులో హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి శుభప్రదమైన ప్రసంగము.

హుజూర్ అన్వర్ తమ ప్రసంగమును బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం తో ప్రారంభించిరి. ఆ తరువాత హుజూర్ అన్వర్ ఈ విధముగా ప్రసంగించిరి. గౌరవనీయులైన అతిథులందరికి అస్సలాము అలైకుం వరహ్మాతుల్లాహి వభర్ఖాతహు.

మీ అందరిపై అల్లాహ్ తాలా యొక్క కరుణ, శుభములు వర్షించు గాకా!. మీరందరు మా ఆహ్వానమును స్వీకరించి ఎంతో అభిమానంతో ఇక్కడికి వచ్చినందుకు ముందుగా నేను మీ అందరికి కృతజ్ఞతలు తెల్పుచున్నాను.

ఆ తరువాత హుజూర్ గారు ఇలా తెల్పిరి: ఇస్లాం వర్గాలలో అహ్మదియ్యా జమాఅత్ ఒక వర్గముగా చెప్పుకోవచ్చును. ఇస్లాం స్థాపకులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం 1400 సంవత్సరాలకు పూర్వం చేసిన ఒక భవిష్యవాణి ప్రకారముగా ఈ అహ్మదియ్యా జమాఅత్ స్థాపించబడినది. అందువలనే ఈ వర్గీయులు ఇతర ముస్లిం వర్గీయుల కన్న ఒక ప్రత్యేకతను సంతరించుకొని యున్నారు. ఎందుకనగా హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ముస్లింలు అనేక వర్గాలలో విడిపోవుదురని నిశ్చయముగా తెల్పినారు, కాని ఆయా వర్గాలలో ఏ ఒక్క వర్గపు ప్రత్యేకతను గూర్చి చర్చించలేదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ భవిష్యవాణిలో ఒక విపత్తు కాలమును గూర్చి అనగా ముస్లింలు ఇస్లాం స్వచ్ఛమైన బోధనలను మరిచిపోవుదురు. వారి ఆచరణలు ధార్మికతకు కట్టుబడి ఉండవని తెల్పుచూ అట్టి ఆధ్యాత్మిక అంధాకార కాలములో అల్లాహ్ తాలా ఒక వ్యక్తిని వాగ్దాత మసీహ్‌గా, వాగ్దాత ఇమాంగా అవతరింప జేయును, అతడే ప్రపంచమంతట శాంతి ప్రధమైన ఇస్లాం బోధనలను వ్యాపింపజేస్తూ ఇస్లాం ఘనతను ప్రకాశింపజేయునని శుభవార్త నందించిరి.

హుజూర్ అన్వర్ మరల ఇట్లు ప్రసంగించిరి: మా అహ్మదియ్యా జమాఅత్ స్థాపకులైన హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని గారే ఇస్లాం స్థాపకులైన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారం వాగ్దాత మసీహ్‌గా, వాగ్దాత ఇమాంగా అవతరించారని అహ్మదీయులమైన మేము విశ్వాసిస్తాము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ జీవితంలో స్వచ్ఛమైన ఇస్లాం బోధనల పైన అవగాహనను పెంచుతూ ఇస్లాం యొక్క వాస్తవికతను ప్రపంచమంత వ్యాపింపజేసినారు.

కావున అన్నింటికన్న ముందుగా నేను మీకు తెల్పునదేమనగా అహ్మదియ్యా ముస్లిం జమాఅత్ ఏదేని నవీన సిద్ధాంతాలను కల్గిన లేదా నూతన ఇస్లాంను ప్రవేశపెట్టు వర్గం కాదని గ్రహించగలరు. మేము కేవలం పవిత్ర ఖుర్‌ఆన్ మరియు హజ్రత్ ముమమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధించిన స్వచ్ఛమైన ఇస్లాం బోధనలను మాత్రమే ఆచరించు వారలము. ఆ విశిష్టమైన బోధనలను ఒకవేళ రెండు పదాలలో చెప్పదలచినచో ఆ పదాలు ఈ విధముగా ఉండును. ఒకటి మన సృష్టి కర్తను ప్రేమిస్తూ అతని హక్కులను చెల్లించడం, రెండవది అతని ప్రాణులను ప్రేమిస్తూ ఆయా ప్రాణుల హక్కులను నెరవేర్చడం.

దేవుని ప్రాణుల పట్ల ప్రత్యేకించి ప్రాణకోటిలో అత్యుత్తముడైన మానవుల పట్ల ప్రేమాభిమానాలను కురిపిస్తూ, వారి పట్ల సానుభూతి చూపమని ముసల్మానులకు బోధించడమైనది. అదే విధముగా అహ్మదీయులమైన మేము శాంతియుత వాతవరణంను నెలకొల్పు ముస్లిములమని, ఇతర ధర్మాల వారితో, ఇతర వర్గాల వారితో సన్నిహిత భావాలతో, ప్రేమానురాగాలతో సత్సంబంధాలను కొనసాగించుటకు ప్రయత్నిస్తున్నామనే విషయం వాస్తవమని చెప్పుకోవచ్చును. అంత మాత్రమున మేము ఏదో ఇస్లాం నుండి వైదొల్గినట్లు గాని, లేదా ఇస్లాం బోధనలలో ఏదేని మార్పులు చేర్పులు చేశామని గాని దీని అర్థం కాదు. కేవలం మేము స్వచ్ఛమైన ఇస్లాం బోధనలను ఆచరించడమే ఈ మా ప్రయత్నానికి మూల కారణం. నేను ముందుగా తెల్పినట్లు అల్లాహ్ హక్కులను మరియు అతని దాసుల హక్కులను నెరవేర్చడమే ఇస్లాం ప్రాథమిక సిద్ధాంతాల పునాది.

ముసల్మానులను ఈ రెండు ప్రాథమిక సిద్ధాంతాలను ఏ విధముగా ఆచరించి చూపమని పవిత్ర ఖుర్‌ఆన్ ఆదేశించినదో దానిని గూర్చి మీకు విడమర్చి చెప్పెదను. పవిత్ర ఖుర్‌ఆన్‌లోని ప్రథమ ఆధ్యాయపు ప్రథమ సూక్తిలోనే ఈ విధముగా తెలుపడమైనది, అపార దయామయుడు, అడుగనిదే ఇచ్చువాడు, పరమ కారుణ్యమూర్తి అల్లాహ్ నామము. రెండవ సూక్తిలో ఆ సకల లోకాల సంరక్షకునికే సకల సంకీర్తనలు. మూడవ సూక్తిలో మరల అపార దయామయుడు, అడుగనిదే ఇచ్చువాడు, పరమ కారుణ్య మూర్తి అని బోధించడమైనది. మొత్తానికి పవిత్ర ఖర్‌ఆన్ యొక్క ప్రారంభపు సూక్తుల ద్వారనే తెలియు వాస్తవమేమనగా, కేవలం ముసల్మానులే అల్లాహ్ (అపార దయామయుడు, పరమ కారుణ్య మూర్తి) అనుగ్రహములను పొందువారు కాదని, ఇతరులు కూడ పొందుతారని మరియు అతడు సర్వ లోకాల సంరక్షుడై నందున కేవలం ముసల్మానులకే దేవుడు కాకుండా క్రైస్తవులకు, యూదులకు, హిందువులకు, సిక్కులకు ఇతర ధర్మాల వారందరికి, వీరందరు కాకుండా చివరికి అతనిని తిరస్కరించు వారికి కూడ అతడే దేవుడని తెలుస్తుంది. అందుకే స్వాభావిక సిద్ధాంతము ప్రకారం అల్లాహ్ తాలా మానవ జాతి మనుగడకు కావలసిన జీవన భృతిని ఏర్పాటు చేసినాడని తెల్పినాడు. తద్వారా అల్లాహ్ కేవలం ముస్లింల ఆరాధ్య దైవమేనని ముస్లింలు ఎక్కడ ప్రకటణ చేయకూడదని, అతడు మానవులందరికి మరియు సకల లోకాల చరాచర జీవులకు కూడ ఆరాధ్య దైవమేనను ఒక సామాజిక హితువును ముసల్మానులందరికి ఇందులో తెల్పబడినది.

ఇదియే గాకా అన్బియా ఆధ్యాములోని 108వ సూక్తిలో కూడ అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పెను: (11 వ పేజీలో)

ఇస్లాం స్థాపకుడైన హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంను అల్లాహ్ తాలా కేవలం ముసల్మానులతోనే ప్రేమాభిమానాలతో వ్యవహరిస్తూ, వారిపట్లనే సానుభూతిని కనబర్చమని ఈ ప్రపంచమునకు పంపలేదు. వారి(స)ని ప్రపంచములో గల వివిధ ధార్మికులందరిపై, వివిధ సిద్ధాంతాలను నమ్మువారిపై కరుణామయుడిగా పంపడమైనది. సారాంశమేమనగా ఏ వ్యక్తిగాని, ఏ జాతిగాని దేవునిపై గుత్తాధిపత్యాన్ని కల్గి యున్నాయని వాగ్దానం చేయలేరని పవిత్ర ఖర్‌ఆన్‌లోని ప్రారంభపు సూక్తులు సాక్ష్యమిస్తున్నాయి. ఎందుకనగా అతడు మానవులందరి ఆరాధ్య దైవము. అంతేగాకా తాను అపార దయామయుడు, పరమ కారుణ్యమూర్తినని ప్రకటించుకొని రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను ప్రపంచ మానవజాతి శాంతి, సామరస్యతలకు, ప్రేమాభిమానాలకు మూల చెలిమగా అవతరింప జేసినాడు. వారు ఏ ధర్మమునకు చెందిన వారైనను, ఏ జాతికి చెందిన వారైనను, వారు ఏ రూపంలో ఉన్నను ఆ ప్రవక్త నుండి ప్రయోజనం పొందెదరు. ఇవే ఇస్లాం ప్రాథమిక సిద్ధాంతములు అయినప్పుడు స్వచ్ఛమైన ముస్లింలు దేవుని ప్రాణకోటిపై బలవంతము, దౌర్జన్యము, అన్యాయం ఏ విధముగా చేయగలరు?. స్వచ్ఛమైన ముస్లింలు ఇతరులకు కష్టాన్ని కల్గించాలని, చెడును తలపెట్టాలని ఎన్నడు ఆలోచించరు.

హుజూర్ అన్వర్ మరల ఇట్లు ప్రసంగించిరి: ఈ నిష్కల్మశమైన బోధనల వలనే జమాఅత్ అహ్మదియ్యా అందరిని ప్రేమించు– ఎవ్వరిని ద్వేషించకు అనే ప్రేమ పూర్వక సందేశాన్ని ప్రపంచములో వ్యాపింపజేస్తుంది. ఈ నిష్కల్మశమైన బోధనల వలనే అహ్మదియ్యా జమాఅత్ ఇతరుల పట్ల ద్వేషంను ప్రదర్శించదు. వాస్తవానికి ఇస్లాం స్థాపకులు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం శాంతి స్థాపనకు కావలసిన ప్రాథమిక విధానాలను ఒకే మాటలో తెల్పిరి. వారి పదం ఎంతో సాధారణముగా యున్నను, దాని వైభవం కూడ అంతే గొప్పగా యుండును. వారు ఆ విధానాన్ని ఈ విధముగా తెల్పిరి, “మనము మన కోసం ఇష్టపడు వాటినే ఇతరుల కోసం ఇష్టపడాలి”.

ఇక్కడ తలెత్తు ప్రశ్న ఏమిటనగా మనం మన జీవితంలో ఏమి కోరుకుంటాము?. మనము కష్టాలను, అవమానాలను కోరుకుంటామా?.

మనము అన్యాయమును కోరుకుంటామా?. మనతో కఠినముగా, క్రూరముగా వ్యవహరించాలని మనము కోరుకుంటామా?. మనము పేదరికాన్ని కోరుకుంటామా?. రాత్రింభవళ్ళు ఆకలి, దప్పికలతో ఉండడంను కోరుకుంటామా?. మన పిల్లలు విషజ్వారాలకు గురి కావాలని, వారికి విద్యా వివేకంలు అందకూడదని, ఎల్లప్పుడు ఏదో ఒక సమస్యతో సతమతం కావాలని కోరుకుంటామా?. నిజానికి ఏ సాధారణ వ్యక్తి కూడ పై వాటిలో ఏ ఒక్క దానిని కోరుకోడు. కావున ముసల్మానులమైన మనము కేవలం మన వారికే కాకుండా ఇతరులకు కూడ సంతోషమును అందించాలని కోరుకోవలెను. మనం మన హృదయాలను మానజాతి శ్రేయస్సు కొరకు తెరచి ఉంచవలెను. మనము ఇతరుల బాధలను, దు:ఖాలను మన బాధలుగా, దు:ఖాలుగా భావించుకోవలెను. ఇతరుల హక్కులను చెల్లించడం, వారి శ్రేయస్సును కోరుకోవడం, వారి మంచిని ఆశించడం, వారు కష్టాలలో ఉన్నప్పుడు వారు ఏ ధర్మానికి చెందిన వారు, వారు ఏ వర్గానికి చెందిన వారు అని ఆలోచించకుండా వారికి సహాయంను అందించి ఆదుకోవడం ప్రతి ముసల్మాను యొక్క బాధ్యత.

కొన్ని సందర్భాలలో ప్రజల మధ్య తగాదలు ఏర్పడు పరిస్థితులు నెలకొంటాయి. మానవ స్వభావం అన్ని విషయాలలో ఒకేలా స్పందించదు. కావున అప్పుడప్పుడు కొన్ని విషయాలలో కొందరిలో భేదాభిప్రాయాలు వస్తూనే ఉంటాయి. కాని ఆ విభేధాలను పరిస్కరించుటకు కావలసిన ఆయుధం ఇతరులపై మన ఆధిపత్యంను చెలాయించకుండా న్యాయ బద్ధముగా, నిజాయితిగా వ్యవహరించడం. ఏ సమస్యనైన దూరం చేయుటకు సరైన ప్రామాణికం న్యాయబద్ధముగా నడుచుకోవడం. ఒకవేళ వ్యక్తులు న్యాయబద్ధముగా, సత్ప్రవర్తనను కల్గి యుండనిచో ఆయా సమస్యలు, బాధలు సద్ధుమనుగుటకు బదులు మితి మీరిపోవును. ఫలితముగా శాంతికి బదులు అశాంతి, అన్యాయం శత్రుత్వం పెరిగిపోవును.

మొత్తానికి అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో అనేక చోట్ల న్యాయాన్ని పాటిస్తూ, ఇతరులతో సత్ప్రవర్తనగా నడుచుకొమ్మని ముస్లింలను ఆదేశించడం జరిగినది. పవిత్ర ఖుర్‌ఆన్‌లో అన్నిసా అధ్యాయపు 136వ సూక్తిలో న్యాయబద్ధతకు కావలసిన ఉన్నత ప్రామాణికమును గూర్చి బోధించడం జరిగినది. అందుకే నిజాయితి కోసం ఒక స్వచ్ఛమైన ముస్లిం తన వ్యక్తి గత ఆవశ్యకతలన్నింటిని విడనాడాలని పవిత్ర ఖుర్‌ఆన్ ఆశిస్తుంది. అంతేగాకా ముస్లింలు తమ ప్రయోజనాలను, బంధూ ప్రీతిని వీడి కేవలం అల్లాహ్ ప్రీతి కోసం సాక్ష్యమును ఇవ్వుమని ఆదేశించడమైనది. వీటినన్నింటిని మించి న్యాయమును స్థిరపర్చుట కొరకు ఒకవేళ మానవుడు తన మనస్సాక్షికి భిన్నముగా, తమ తల్లి దండ్రులకు, బంధు మిత్రులకు వ్యతిరేకముగా సాక్ష్యమివ్వలసి వచ్చినను సంతోషముతో సాక్ష్యమివ్వ వలెనని ఆజ్ఞాపించడం జరిగినది.

హుజూర్ అన్వర్ మరల ఇలా ప్రసంగించిరి: ఒక మానవుడు ఎల్లప్పుడు నిజాయితికి కట్టుబడి ఉండుటకు ప్రాముఖ్యత నివ్వాలని ఇస్లాం బోధిస్తుంది. అందుకే ఏ మానవుడు కూడ సత్యాన్ని దాచిపెట్టుటకు మరియు అసత్య సాక్ష్యాన్నిచ్చుటకు ప్రయత్నించరాదు. మానవుడు ఏనాడు తన మనోవాంచలను అనుసరించరాదు. ఎందుకనగా వాటివలన అసూయ, శత్రుత్వం జనించును. ఫలితముగా వాస్తవాల నుండి దూరమగును. ఈ సువర్ణ సూత్రాలే నేడు ప్రపంచ సమస్యలను పరిష్కరించుటకు, అన్ని రకాల విద్వేశాలను దూరం చేయుచూ శాంతియుత వాతవరణంను నెలకొల్పుటకు, పరస్పర గౌరవ మర్యాదలను కాపాడుటకు దోహద పడుతాయి.

పవిత్ర ఖుర్‌ఆన్ లోని అన్నహల్ అధ్యాయపు 91వ సూక్తిలో అల్లాహ్ తాలా ముసల్మానులను ఈ విధముగా ఆదేశించెను: కేవలం సత్యాన్ని పలుకుచు, న్యాయాన్ని కాపాడటమే కాకుండా ఇతరులకు ఉపకారం చేయుము. ఇవే పవిత్ర ఖుర్‌ఆన్ యొక్క చివరి ఆదేశాలు కావు. ఎందుకనగా ఒక వ్యక్తి సాటి వారికి ఉపకారం చేసినచో అందుకు ప్రతిఫలముగా ఏదో ఒకటి తప్పక ఆశించును, లేదా తాను చేసిన ఉపకారమును పదే పదే గుర్తుచేసుకొనును. అందుకే ఉపకారమును కూడ తన బంధుమిత్రులకు చేసినట్లుగా చేయవలెనని పవిత్ర ఖుర్‌ఆన్ బోధిస్తున్నది. అనగా, ఒక వ్యక్తి ఇతరులతో తన ప్రాణ మిత్రులతో, రక్త సంబంధీకులతో వ్యవహరించినట్లుగా ప్రేమానురాగాలతో, అప్యాయత అనుబంధాలతో వ్యవహరించవలెను. ఒక తల్లి తన సంతానం కోసం ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా నిర్వ్యామంగా సేవచేయునో, అదే విధముగా ఇతరులకు సేవలందించుటకు సిద్ధముగా ఉండవలెను.

ఇస్లాం ముసల్మానులలో నిస్వార్ధం, సత్కార్యపు లక్షణములను పునరుద్ధరింప జేస్తుంది. మానవ సేవ కోసం తమ హృదయాలను విశాలం చేసుకొనుమని ఆదేశిస్తుంది. ఒకవేళ మనము ఈ సువర్ణ సూత్రాలను ఆచరించడం ప్రారంభించినచో మన చుట్టు ప్రక్కల ఉన్న విద్వేషపు గోడలను కూల్చి వేయవచ్చును. ఫలితముగా మానవ సమాజంలో విభేదాలు సృష్టించు మూలకాలన్ని అంతమొందును. మానవ సమాజంలో వ్యక్తి గత స్థాయి నుండి అంతర్జాతీయ్య స్థాయి వరకు శాంతిని స్థిరపర్చుటకు కావలసిన సాధనం ఈ సూత్రాలే. ( ఆధారం: బదర్ వార పత్రిక ఉర్దూ, జనవరి 19, 2017)

ప్రపంచ చరిత్రను చూసినచో గత జాతుల మధ్య కూడ విభేదాలు తలెత్తినాయి. బాధకరమైన విషయమేమిటనగా ఆ విభేదాలే నేడు కూడ తలెత్తుచున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించడాని పవిత్ర ఖుర్‌ఆన్‌లోని అల్ మాఇదా అధ్యాయపు 9వ సూక్తిలో బుద్ధి చాతుర్యము, ఓర్పును పాటించమని సూచించడమైనది. అంతేగాకుండా శత్రుత్వం, ద్వేషం ఈ రెండు అన్యాయమును, ప్రతీకారం తీర్చుకొనుటకు ప్రేరేపించరాదని కూడ హెచ్చరించినది. కేవలం న్యాయము, నిష్పాపరత ఈ రెండే ఎల్లప్పుడు దేవుని ప్రీతిని పొందునట్లు చేయును.

పవిత్ర ఖుర్‌ఆన్‌లోని అన్ఫాల్ అధ్యాయపు 62వ సూక్తిలో అల్లాహ్ తాలా ఈ విధముగా ఆదేశించెను. ఎల్లప్పుడు శాంతిస్థాపనకు కృషి చేయట ముసల్మానుల బాధ్యత. అందుకోసం వచ్చిన ఏ అవకాశమును కూడ పొరపాటున కూడ చేయి జార్చుకోరాదు. అంతేగాకా ఈ సూక్తిలోనే మరో విషయమును కూడ తెల్పినది, అదేమనగా యుద్ధం లేదా తగాద తరువాత శత్రువు లేదా ప్రత్యర్ధి సందిని కోరుకున్నచో ఆ సమయంలో మీరు తప్పకుండా సందిని కుదుర్చుకొనుటకు ప్రాధాన్యత ఇవ్వవలెను. ఈ సూక్తియే గాకా తదుపరి సూక్తిలో అల్లాహ్ తాలా మరల ఈ విధముగా ఆదేశించెను. ఒక వారు మీతో ఒడంబడిక కుదుర్చుకొని మిమ్ములను మోసం చేయాలని ప్రయత్నిస్తున్నట్లు మీరు భావించినను, అల్లాహ్‌పై మీరు విశ్వాసంను పెంచుకొని ఒడంబడికను కుదుర్చుకోవలెను. అంతేగాకా ఎప్పుడైనా, ఎక్కడైనా శాంతి స్థాపనకు ఒడంబడికను కుదుర్చుకొనుటకు ఏ చిన్న అవకాశము లభించినను ఎలాంటి భయాందోళనలకు గురి కాకుండా పూర్తి నమ్మకంతో ఒడంబడికను కుదుర్చుకొనుటకు ప్రాధాన్యత నివ్వవలెనని, అట్టి అవకాశంను వదిలి వేయుటకు ఎలాంటి సాకులు, కారణాలను వెదుకకూడదని ముసల్మానులకు పదే పదే ఆదేశించడమైనది.

హుజూర్ అన్వర్ మరల ఇట్లనిరి: ఇవి ఇస్లాం బోధనలు, ఇవి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి పవిత్రమైన కర్మలు. శాంతి స్థాపన కోసం ఇంతగా పాటుపడిన వారు కేవలం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక్కరేనని చరిత్ర కూడ సాక్ష్యము పలుకుతుంది. ఈ అంశంలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో ఎవ్వరు పోటి పడలేరు. ఒకవేళ ఎవరైన న్యాయబద్ధముగా, మానవత్వంతో ఇస్లాం ప్రారంభపు రోజులను చూసినచో ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ఖులఫాయే రాషిదీన్‌ల కాలంలో చేసిన యుద్ధాలన్ని కేవలం ఆత్మరక్షణ కోసం శత్రువులను ఎదుర్కొనుటకు చేసిన యుద్ధాలేనని, అంతేగాకా ఆ యుద్ధాలన్ని శత్రువులే అన్యాయముగా ముసల్మానులపై దౌర్జన్యం చేస్తూ వారిని అంతమొందించుటకు ప్రారంభించినవే తప్ప ముసల్మానులు ప్రారంభించినవి కావని, ఆc హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎల్లప్పుడు శాంతి స్థాపనకే ప్రయత్నించేవారని తప్పకుండా గ్రహించెదరు.

హుజూర్ అన్వర్ మరల ఇట్లనిరి: యుద్ధాలను, వైశమ్యాలను

అంతమొందించుటకు అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లోని ముహమ్మద్ అధ్యాయపు 5వ సూక్తిలో ఒక బంగారు మార్గమును సూచించిరి. అదేమనగా, యుద్ధం ముగిసిన తరువాత విజయము పొందిన వర్గీయులు కరుణను కురిపిస్తూ వారి చేతులో బంధీలుగా ఉన్న వారందరిని విడిచివేయవలెను. ఆ బంధీలను ఉపకార దృక్పథంతో లేదా కొంత మొత్తమును పరిహారముగా తీసుకొని వారిని విడిచిపెట్టవలెను. కాని నేడు మనము సంవత్సరాలకు, సంవత్సరాలుగా బందీలుగా చెరసాలలో బందించి వారి పట్ల ఎంత క్రూరముగా ప్రవర్తించడమును చూస్తున్నాము. బహుశా వారిలో లక్షలలో ఒకరికి న్యాయము జరిగి విడుదల చేయబడుతారు.

హుజూర్ అన్వర్ మరల ఇట్లు ప్రసంగించిరి: అందుకు భిన్నముగా మనము అత్యంత ప్రసిద్ది గాంచిన యుద్ధముగా పేర్కొనబడే బదర్ యుద్ధమును చూసినచో ముష్రిమేతరులైన మక్కా వాసులు ఇస్లాంను శాశ్వతముగా నాశనం చేయుటకు పూర్తిగా ప్రయత్నించిరి. అయినా కూడ ఆ యుద్ధంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఎంతో దయను కురిపించిరి. వారు ప్రతీకారం తీర్చుకొనుటకు బదులు వారు వ్యతిరేకులకు నిశ్చియించిన శిక్ష వలన తరువాత కాలంలో రెండు విభిన్న వర్గాల ఐక్యతకు పూనది వేసినది. యుద్ధ ఖైదిలతో ప్రతికారం తీర్చుకొనుటకు బదులు చదవడం, వ్రాయడం వచ్చిన ఖైదిలకు చదువు రాని ముస్లింలకు చదువు నేర్పించమని ఆదేశించిరి. ఈ విధముగా విద్యను బోధించడం వలన వారు చెరసాల నుండి విముక్తి పొందినారు. ఈ విధముగా యుద్ధ వాతవారణంను శాంతియుత వాతవరణంగా మార్చిన ఇలాంటి ఉదాహరణలు ప్రపంచములో సామాన్యముగా ఎక్కడా దొరకవు. ముసల్మానుల పట్ల క్రూరముగా ప్రవర్తించిన వారి పట్ల కూడ ప్రేమగా వ్యవహరించడం జరిగినది. వారిని ఉపాధ్యాయులుగా కూడ ఉపయోగించుకోవడం జరిగినది. ఈ ఉదాహరణ ద్వారా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి జీవితపు రెండు కోణాలు మనకు స్పష్టముగా కనిపిస్తున్నాయి. అందులో ఒకటి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి అనుచరులతో దౌర్జన్యముగా ప్రవర్తించిన వారితో ఏనాడు ప్రతికారం తీర్చుకోలేదు, వారి పట్ల దురుసుగా ప్రవర్తించలేదు. రెండవది వారి దృష్టిలో విద్యకు ఎంతటి ప్రాముఖ్యత గలదో కూడ మనకు అర్థం అవుతుంది. ప్రజలు జీవనపు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని వారు కోరుకునేవారు. అందుకు మార్గం విద్య ఒక్కటే అని వారు గ్రహించిరి. ఏ ప్రపంచ నాయకుడు కూడ ఈ కోణంలో ఆలోచించడు. నిశ్చయముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వివేకం, విజ్ఞతలో ఎంతో ఘనుడని వారి ఆచరణల ద్వారా తెలుస్తుంది.

హుజూర్ అన్వర్ మరల ఇలా ప్రసంగించిరి: కాని నేడు కొందరు ముసల్మానుల విద్వేషపూరితమైన చర్యల వలన ప్రపంచమంతయు ఇస్లాం ఒక మతోన్మాధ, అసహనమైన ధర్మమని ప్రచారం చేయుటం జరుగుతుంది. కాని వాస్తవానికి ఇస్లాం ధర్మమే ధార్మిక స్వేచ్ఛను, వ్యక్తిగతమైన స్వేచ్ఛలతో కూడిన బోధనలను బోదించడమైనది. ధార్మిక విషయంలో ఎలాంటి ఒత్తిడి పనికిరాదని ఇస్లాం స్పష్టముగా తెలియపర్చినది. ధార్మిక అంశం హృదయంతో ముడిపడి యున్నది. ఆరంభములో ముసల్మానులలు యుద్ధాలు చేయడం వాస్తవమే. కాని ఆ యుద్ధాలు ఇతర దేశాల సరిహద్దులను ఆక్రమించుటకు గాని, లేదా ముష్రిమేతరులను బలవంతముగా ముస్లింగా మార్చుటకు చేయబడలేదు. వారు కేవలం ధార్మిక స్వేచ్ఛ హక్కును ప్రపంచ వ్యాప్తముగా స్థిరపర్చడం కోసం పోరాటం చేసిరి. పవిత్ర ఖుర్ఆన్ బోధనలు ఈ విషయమును ఎంతో స్పష్టముగా బోధించినవి. ఈ విధమైన ప్రతిఘటణతో కూడిన యుద్ధాలు కొనసాగించమని ముసల్మానులకు అల్ హజ్ అధ్యాయపు 41వ సూక్తిలో అల్లాహ్ తాలా ఆదేశించడమైనది. ఈ సూక్తిలో అల్లాహ్ తాలా ఈ విధముగా ఉపదేశిస్తున్నాడు: ఈ అనుమతి వారికి ఎందుకు ఇవ్వబడినదనగా ముసల్మానులపై వారు పదే పదే దాడులు చేయుచుండిరి. ఫలితముగా వారు కేవలం ఇస్లాంనే గాకుండా ధార్మిక స్వేచ్ఛను కూడ అంతం చేయాలని నిశ్చయించుకొనిరి. పవిత్ర ఖుర్ఆన్ ఈ విధముగా తెల్పుచున్నది. ఒకవేళ ముసల్మానులకు వారి దాడులను ఎదుర్కొనుటకు అనుమతి నివ్వనిచో ప్రపంచములో చర్చీలు గాని, మందీరాలు గాని, మస్జిద్‌లు గాని, ఇతర ఆరాధన కేంద్రాలుగాని ఏవి కూడ సురక్షితముగా ఉండేవి కావు. కావున ప్రజలు వారి ఇష్టానుసారముగా వారి ధార్మిక హక్కుతో ఆరాధనలు చేసుకొనుటకు స్వేచ్ఛ ఉండాలనే లక్ష్యముతోనే ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు వారి అనుచర వర్గం యుద్ధాలలో పాల్గొనిరి.

హుజూర్ అన్వర్ మరల ఇట్లు ప్రసంగించిరి: ఇస్లాం ఇతరుల హక్కులను హరించి వేస్తుందని ఇస్లాం పై నిందలు మోపే కాలంలో మనము ఉన్నాము. కాని వారి ప్రచారానికి పూర్తి వ్యతిరేకముగా వాస్తవము ఉన్నది. ఇస్లాం ధర్మపు బోధనలు మానవులందరి మరియు ఇతర ధర్మాల వారి హక్కులన్నింటిని కాపాడుటకు కావలసిన బరువు బాధ్యతలను మోయుచున్నది. ఇస్లాం ధర్మము యూదులు, క్రైస్తవుల హక్కులను కాపాడుతుంది. హిందువుల, సిక్కుల హక్కులను కూడ కాపాడుతుంది. ఇతర ధార్మిక వ్యవస్థల, ఇతరుల సిద్ధాంతాలను కూడ గౌరవిస్తుంది. ఇస్లాం యొక్క ఈ ఉన్నత ప్రామాణికమును సుస్థిరపర్చుటకే పూర్వంలో ముస్లింలు తమ ప్రాణాలను కూడ త్యాగం చేసిరి. తద్వారా ధార్మిక స్వేచ్ఛ, ధర్మపు రక్షణ రెండింటిని ప్రపంచానికి అందజేసెను.

హుజూర్ అన్వర్ మరల ఇట్లు ప్రసంగించిరి: అదే విధముగా త్వాహ్ ఆధ్యాయపు 132వ సూక్తిలో మరొక ఇస్లాం సిద్ధాంతము పొందుపర్చడమైనది. అందులో ఏ జాతి కూడ మరొక జాతి సంపదను కొల్లగొట్టుటకు ప్రయత్నించ రాదని, తనది కాని సంపదను ఆక్రమించు అత్యాశను కల్గిఉండరాదని బోధించడమైనది. కాని నేడు మనము ప్రపంచమును చూసినచో ప్రతి ఒక్కరు ఇతరుల సంపదను అక్రమముగా ఆక్రమించుకొనుటకు హుహ్యాలు రచించున్నారు. వారి ధనము, సంపదను అనవసర అవసరాల కోసం వృదాగా ఖర్చులు చేయించుచున్నారు. నేడు జరుగుతున్న యుద్ధాల వెనుక గల ఆంతర్యము కూడ ఇదియే. నిజానికి ఈ స్వార్థం, అత్యాశ మానవ విలువలను పూర్తిగా నాశనం చేసినవి. ప్రపంచ శాంతిని కూడ విచ్చిన్నం చేసినవి. ఉదా॥ కొన్ని దేశాలలో ఉన్న ఖనిజ సంపదను, పెట్రోలియం వంటి ముడి సరుకును ఆక్రమించుకోవడం కోసం మరి కొన్ని దేశాలు సంపద ఉన్న దేశాల ప్రజల హక్కులను కాల రాస్తున్న పట్టించుకోవడం లేదు. కాని ప్రజలు గ్రుడ్డివారు కాదు, మూగవారు కాదు, చెవిటి వారు కాదు. ఇలాంటి పాలసిలు న్యాయబద్ధమైన పునాదులపై లేవని ప్రతి ఒక్కరు గ్రహించ గల్గుతున్నారు. (రాబోవు సంచికలో)

### ప్రకటణ:

రమజాన్ మాసంలో ప్రతి ఒక్కరు ఫిత్రానా చెల్లించవలెను. ఇందుకుగాను పెద్దలకు ధర్మశాస్త్రము ప్రకారం ఒక్కొక్కరికి 70రూపాయల చొప్పున మరియు పిల్లలకు సగం అనగా 40 రూపాయాలు చొప్పున ఫిత్రానా చెల్లించాలని ఈ సంవత్సరము అహ్మదియ్య జమాఅత్ హైద్రాబాద్ కమీటి నిర్ణయించిది. కావున అందరు తమ తమ వంతుగా ఫిత్రానా చెల్లించాలని కోరడమైనది.

### 124 వ వార్షిక బహిరంగ సభ, ఖాదియాన్

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 124వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు 28, 29, 30, డిసెంబర్ 2018 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్.

( నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్)

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9493113322
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516 ఖాదియాన్
POSTAL REG NO GDP-38/2017-2019, **Vol. 3. Thursday, 07 JUN 2018 Issue No. 23**

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

**ANNUAL SUBSCRIPTION:Rs.500/- (Per Issue: 9/- ) (WEIGHT: 20-50, grms / issue)**

# అహ్మదియ్య జమాఅత్ ఖలీఫాల దుఆల ఆమోద విశ్వాసభరిత సంఘటనలు (చివరి భాగం)

## హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా దుఆ ఆమోద విశ్వాసపూరిత సంఘటనలు

మనము పవిత్రమైన 5వ ఖిలాఫత్ కాలములో నుండి జరుగుచున్నందున ఇది అల్లాహ్ తఆలా శుభము, ఉపకారము మాత్రమే. వారి ఉద్రేకపూరితమైన నాయకత్వములో అహ్మదియ్య బృందము విద్యుత్తు వేగముతో మైదానము తరువాత మైదానమును దాటుచు, గొప్ప గొప్ప లక్ష్యములను దాటుచుపోవుచున్నట్లు మనము స్వయముగా దర్శించుచున్నాము. వారితో దైవ వాగ్దానము --- యున్నది. అనగా ఓ మస్రూర్ నేను నీ వెంట యున్నాను. దేవుడు వారి వెంట యుండడమే అల్లాహ్ తఆలా అసాధారణ రీతిలో వారి బాధాతప్త, దుఃఖకర దుఆలను ఆమోదించుచున్నాడని తెలియుటకు సరిపడ నిదర్శనము. ఇందుకు అహ్మదియ్య జమాఅత్ మొత్తం సాక్ష్యముగా యున్నది. హజ్రత్ అమీరుల్ మువినీన్ ఖిలాఫత్ ఆరంభము నుండే జమాఅత్ సభ్యులకు దుఆల వైపు సూచించుచున్నారని బాలునికి, వృద్ధునికి, యువకునికి తెలుసు.

ఇదియే కాక అహ్మదియ్య ఖిలాఫపత్ స్వర్ణోత్సవాల విజయము, సఫలము కొరకు దుఆల ఒక ప్రత్యేక కార్యాచరణ రూపొందించిరి. ఇప్పుడు నేను వారి దుఆల ఆమోద కొన్ని సంఘటనలను శ్రోతలకు తెలిపెదను.

7 అక్టోబర్ 2005 రోజును అహ్మదీయులు ఎలా మరచిపోగలరు. పవిత్ర రమజాన్ మాసములో దుష్ట క్రూరులు పాకిస్తాన్ మండీ బహావుద్దీన్ ప్రాంతములో జమాఅత్ మస్జిద్‌లో ఫజర్ నమాజ్ చదువుచుండగా అమాయక అహ్మదీయులపై దౌర్జన్యము చేసిరి. దాని ఫలితముగా సుమారు 20 మంది అమరులై తమ నిజమైన యజమాని వద్దకు చేరుకొనిరి. ఈ విషయము హజ్రత్ అమీరుల్ మువినీన్ గారికి అందగానే ఎంతో వ్యాకులత, దుఃఖముతో అదే రోజు ఖుత్బా జుమాలో ప్రస్తావించిరి. పీడిత అహ్మదీయుల కొరకు వారు దుఆ చేయుచు ఇట్లనిరి. అల్లాహ్ తఆలా ఈ క్రూరులను స్వయముగా శిక్షించుగాక! వారి పదములు అక్షర రూపం దాల్చినవి. దేవుని ప్రకోపము ఇట్లు ఉప్పొంగెను.

'విని దేవుని ప్రకోపము ఉప్పొంగినది. అందరిని మ్రింగే విధముగా
భూమి పలిగినది.'

మరుసటి రోజు ముజఫ్ఫరాబాద్ ప్రాంతములో ప్రళయ దినమును తలపించు భూకపంము సంభవించి మొత్తం నగరము నాశనమయ్యెను. గ్రామము మొత్తం తలక్రిందులయ్యెను. వేలాది మంది చనిపోయిరి. కోట్లాది కోట్ల నష్టము వాటిల్లెను. ఈ ప్రళయ దినమును తలపించు భూకంపములో అల్లాహ్ తఆలా కృపానుసారము ఒక అహ్మదీ ప్రాణ నష్టము సంభవించలేదు. ఫాతబిరూ యా ఉలిల్ అబ్సార్.

హజ్రత్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ దుఆ ఆమోద విస్మరించలేని ఒక సజీవ మహిమ. 4 మే 2006 గురువారము. హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ తమ పశ్చిమ దేశముల పర్యటనలో భాగంగా ఫిజిలో యుండిరి. రాత్రి సమయం సుమారు 2:30 లేదా 3:00 గం॥లు. రబ్వా, లండన్, ప్రపంచ ఇతర దేశముల నుండి ఫోన్లు వచ్చుచున్నవి. ఇప్పుడు టి.వి. లో ప్రసారమగుచున్న వార్తల అనుసారము ఫిజి వెంట యున్న టోంగా దివిలో పెద్ద సునామి వచ్చినది. ఈ సునామి లక్షలాది మందిని ముంచి వేసిన, ప్రపంచములోని అనేక దేశములను నాశనము చేసిన ఇండోనేషియా సునామి కంటే పెద్దది. ఉ॥ 4.30 గం॥లకు హుజూర్ ఫజర్ నమాజ్ చదివించుటకు బయటికి వచ్చినప్పుడు హుజూరె అన్వర్ సేవలో తుఫాను గురించి నివేదిక అందించినారు. యోగక్షేమాలు తెలుసుకొనుటకు ఫోన్ ద్వారా వచ్చిన సందేశముల గురించి చెప్పనైనది. హుజూరె అన్వర్ ఫజర్ నమాజ్ చదివించిరి. దీర్ఘ సజ్దాలు చేసిరి. దేవుని ఆస్థానములో యాచించిరి. నమాజ్ ముగించుకొని దేవుని మసీహ్ ఖలీఫా జమాఅత్ సభ్యులనుద్దేశించి "బాధ పడకండి! అల్లాహ్ తఆలా అనుగ్రహించును. ఏమి కాదు" అనిరి.

అనంతరం హుజూరె అన్వర్ హొటల్ తిరిగి వెళ్లి పోయిరి. తిరిగి వచ్చిన తరువాత మేము టి.వి.ఆన్ చేయగా ఈ సునామి శక్తి తగ్గుతున్నదని వార్తలు ప్రసారం కావడం మొదలైనది. నెమ్మ నెమ్మదిగా దాని తీవ్రత ముగియుచున్నది. దాదాపు 2 లేదా 2:30 గం॥లలో ఈ సునామి పూర్తిగా అంతమైనదని వార్తలు వచ్చినవి. ఆ రోజు ప్రపంచము ఒక విచిత్ర దృశ్యము చూచెను. రాబోవు కొన్ని గం॥లలోనే లక్షలాది మందిని నాశనము చేసే, మొత్తం ప్రాంతమును భూమి నుండి అంతము చేసియుండే సునామిని వర్తమాన ఖలీఫా దుఆతో కొన్ని గం॥లలోనే అల్లాహ్ తఆలా అంతము చేసెను. ఆ రోజు ఫిజి పత్రికలలో సునామి దాటిపోవుట మహిమ కంటే తక్కువ కాదని వార్తలు ప్రచురించిరి. నేను అల్లాహ్ తఆలా ప్రమాణముతో చెప్పుచున్నాను, ఇందుకు సాక్షిని ఇది వర్తమాన ఖలీఫా దుఆ మహిమతోనే సాధ్యమైనది. కనుక నేడు జమాఅత్ ప్రగతి అహ్మదియ్య ఖిలాఫత్‌తో జోడించబడినవి. ప్రపంచ జీవితము అహ్మదియ్య ఖిలాఫత్‌తో జోడించబడెను.

నేడు అహ్మదియ్య జమాఅత్ ప్రతి సభ్యుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ పదముల సత్యమునకు సాక్షి. దైవ సాక్ష్యము! నేడు మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఖలీఫాకు సహాయముగా మరొక నాలుక మాట్లాడుచుండగా మనము స్వయముగా మన కనులతో చూచితిమి. తమ చెవులతో వింటిమి. ఖలీఫతుల్ మసీహ్ చేతుల శక్తికి మరొక హస్తము నడుచుచుండగా ప్రపంచము మొత్తం చూచుచున్నది. ప్రపంచములోని పెద్ద పెద్ద పార్లమెంట్ భవనములు ఈ పవిత్ర ఉనికి వెనుక దేవుని హస్తమున్నదని, దేవుని ద్వారా సహాయము పొందుచున్నారని సాక్ష్యమిచ్చుచున్నవి.

కనుక నేడు మనము ఎంతో అదృష్టవంతులము. ప్రతి రోజు మనము మన కనులతో మన ప్రియమైన యజమాని హజ్రత్ అమీరుల్ మువినీన్ అయ్యదహుల్లాహు తఆలా గొప్ప నాయకత్వములో జమాఅత్ ప్రగతి, విజయముల దృశ్యములను చూస్తున్నాము. నిలబడుము! తమ ప్రతి ప్రాపంచిక, ఆధ్యాత్మిక ప్రగతి కొరకు ఖిలాఫత్ పాదములలో తమ తల వంచుము. ఖలీఫతుల్ మసీహ్ చేతులలో తమ ఉనికిని స్నానము చేయించేవాని చేతిలో భౌతికకాయం యున్నట్లు అప్పగించుము. ఇందులోనే మన ప్రగతికి నమ్మకము గలదు. దుఆ గురించి ఆదేశించుచు ఖలీఫతుల్ మసీహ్ ఇట్లనిరి.

"అతడు నిజమైన వాగ్దానముల దేవుడని గుర్తుంచుకొనుము. అతడు నేడు అతని ప్రియమైన మసీహ్ జమాఅత్‌పై హస్తము వాల్చియున్నాడు. అతడు మనలను ఎన్నడు వీడడు, ఎన్నడు వీడడు, ఎన్నడు వీడడు. గత ఖిలాఫత్‌లలో చేసినట్లు అతడు నేడు తన మసీహ్‌తో చేసిన వాగ్దానములను పూర్తి చేయుచున్నాడు. గతములో ప్రసాదించినట్లే ఇప్పుడు కూడ ప్రసాదించుచున్నాడు, ప్రసాదించును. ఇన్షాఅల్లాహ్. కాని అవసరమున్న విషయమేమనగా ఒకరు అల్లాహ్ తఆలా ఆదేశములను పాటించక స్వయముగా మోసపోకూడదు. తన అంతమును చెడగొట్టుకోకూడదు. దుఆలు చేయుచు అతని వైపు మోకరిల్లుచు, అతని శుభమును యాచించుచు అతని ఆస్థానమున పడి యుండుము. ఈ దృఢమైన కడియమును పట్టుకొని యున్నచో ఎవరు మీకు నష్టము కలిగించలేరు. అల్లాహ్ తఆలా అందరిని అనుగ్రహించుగాక! (ఖుత్బాతె మస్రూర్ సంపుటి 2 పుట 354)

అల్లాహ్ తఆలా సదా మనందరిని ఖిలాఫత్‌తో అనుబంధము కలిగియుండి, ధార్మిక సేవలను చేయుటకు అల్లాహ్ తఆలా అనుగ్రహించుగాక! ఆమీన్.

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz